తెరపైకి విద్యుత్ ప్రీపెయిడ్



- ఎన్పీడీసీఎల్‌లో సరికొత్త ప్రయోగం
- మొండి బకాయిలు వసూలయ్యే అవకాశం
- తొలి విడతగా ప్రభుత్వ రంగ సంస్థల్లో..
- నెలాఖరులోపు లేదా సెప్టెంబరు మొదటి వారంలో మీటర్లు వచ్చే అవకాశం
- ప్రక్రియ మొదలైంది: 'ఆంధ్రజ్యోతి'తో ఎస్ఈ సురేందర్

9

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



12
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం 28 ఆగస్టు 2017

గ్రానైట్‌పై జీఎస్టీని
తగ్గించాలి

- ఖమ్మంలో గ్రానైట్ పరిశ్రమ యజమానుల ర్యాలీ
- దీక్షకు పలువురి సంఘీభావం

12



ఖమ్మంలో గ్రానైట్ యజమానుల ర్యాలీ

సింగరేణి ఎన్నికలు
ప్రతిష్ఠాత్మకం

- గెలిచి తీరాలి : సీఎం కేసీఆర్, ఎంపీ కవిత
- కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలతో హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం

3



జీకేఓసీ ప్రాజెక్టును పరిశీలిస్తున్న పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు

- పరిశ్రమల వ్యర్థాలతో నదీజలాలు కలుషితం
- కాలుష్య నియంత్రణకు ప్రభుత్వానికి నివేదిక
- సాగుకు సాంకేతికతను అనుసంధానించాలి
- 'మద్దతు' అడిగితే జైల్లో పెడతారా
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి
- బృందం సభ్యులతో జిల్లాలో పర్యటన
- నేడూ పలు ప్రాంతాల సందర్శన

నీటి కాలుష్య నియంత్రణపై దృష్టి

పరిశ్రమల వ్యర్థాలతో నదీజలాలు కలుషితమవుతున్నాయని, నీటి కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతామని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి అన్నారు. నియంత్రణకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని వివరించారు. కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్దతు ధర అడిగినందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం చేతులకు బేడీలు వేసి జైళ్లకు పంపడం దారుణమని పేర్కొన్నారు.

-ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

సెంటర్‌స్ప్రెడ్‌లో

స్వచ్ఛ పర్యావరణమే భవిష్యత్ తరాలకు ఆస్తి

ఖమ్మం వెలుగుమట్ల పార్కు సందర్శనలో ఎంపీల బృందం



ఖమ్మం వెలుగుమట్ల పార్కులో మ్యాపును పరిశీలిస్తున్న బృందం



వర్షపాత గణాంకాలు

- కొత్త మండలాల్లో బిగించని పరికరాలు
- పాత మండలాల లెక్కలే ప్రాతిపదిక
- అశాస్త్రీయ విధానంతో అన్నదాతలకు నష్టాలు
- అధికారులు చొరవ చూపితేనే ఫలితం

చంద్రుగొండలో ఇటీవల భారీ వర్షం కురిసింది. నాలుగు సెం.మీ వర్షపాతం నమోదైంది. పక్కనున్న అన్నపురెడ్డిపల్లి మండలంలో మాత్రం చినుకు జాడ కానరాలేదు. అధికారులు మాత్రం ఇరు మండలాల్లో సమృద్ధిగా వర్షం కురిసిందని ప్రభుత్వానికి నివేదికలు పంపారు. కొత్త మండలాల్లో వర్షపాతం నమోదు పరికరాలను ఏర్పాటు చేయకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. దీనివల్ల పాత మండలాల లెక్కలే 'కొత్త' వాటికి శరణ్యమవుతున్నాయి.

-సుజాతనగర్/కరకగూడెం

9

కష్టాల 'కస్తూర్బా'!



- అధ్వానంగా నిర్వహణ
- బాలికలకు అందని ప్లేట్లు, దుస్తులు
- మూడు నెలలుగా కాస్మెటిక్ చార్జీలు బంద్
- ఇబ్బందిపడుతున్న విద్యార్థినులు
- చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

కస్తూర్బా విద్యార్థినులు కష్టాలతో కొట్టుమిట్టాడుతున్నారు. పాఠశాలల నిర్వహణ అధ్వానంగా మారడంతో ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం మూడు నెలలుగా కాస్మెటిక్ చార్జీలను నిలుపుదల చేయడం.. దుస్తులు, ప్లేట్లను కూడా సక్రమంగా ఇవ్వకపోవడంతో ఇంటి ముఖం పడుతున్నారు. మెనూ అమలు కూడా అంతంతమాత్రంగా ఉండటంతో విద్యార్థినులు అనారోగ్యానికి గురవుతున్నారు. -జూలూరుపాడు

9

ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రాథమిక నిబంధనలు



తల్లాడ: ఉపాధ్యాయల నియామకం, విధుల్లో చేరిన తర్వాత ప్రభుత్వం కొన్ని ప్రాథమిక నిబంధనలను నిర్ధేశించింది. ఆ రూల్స్‌ను ప్రతీ ఒక్క ఉద్యోగి తప్పనిసరిగా పాటించాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. ఎఫ్‌ఆర్ 12(ఏ) శాశ్వత పోస్టులోకి ఇద్దరు అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులను ఒకేసారి నియమించరాదు. ఎఫ్‌ఆర్12(బీ) ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఒకేసారి రెండు లేక అంతకంటే ఎక్కువ పోస్టుల్లో నియమించరాదు. ఎఫ్‌ఆర్12(సీ) ఉద్యోగి సెలవులో ఉంటే ఆపోస్టులో మరొకరిని నియామకం చేయకూడదు. ఎఫ్‌ఆర్15(బీ) ఉద్యోగి ఒక్కరోజు కూడా మెడికల్ లీవ్ పెట్టుకోవచ్చు. ఎఫ్‌ఆర్18 గవర్నమెంట్ అపాయింట్‌చేస్తే తప్ప ఏ ఉద్యోగిక ఒకేసారి ఐదుసంవత్సరాల కంటే ఎక్కువ సెలవు మంజూరు చేయకూడదు.

పరమ పవిత్రం.. తులసీ పత్రం



ఖమ్మం సాంస్కృతికం: ఎవరింటిలో తులసీవనం ఉంటుందో ఆ ఇల్లు సర్వతీర్థస్వరూపమై వర్ధిల్లుతుంది. యమదూతలు అక్కడకు రాలేరు. సర్వపాప సంహారకమైన ఈ తులసీవనాన్ని ఎవరు ప్రతిష్టిస్తారో, వారికి యమధర్మరాజును దర్శించేపని ఉండదు. అంటే నరకానికి వెళ్లరని పుణ్యాత్ములై స్వర్గాన్నే పొందుతారనీ భావం. గంగాస్నానం, నర్మదా దర్శనం, తులసీ సేవనం, ఈ మూడూ సమాన ఫలదాయకాలేనని పెద్దలు చెబుతున్నారు. తులసినీ ప్రతిష్టించినా, తడిపినా, తాకినా, పెంచినా, మానసిక శారీరక పాపాలేగాక, మాటల వలన పాపాలూ కూడా మటుమాయమై పోతాయి. తులసి గుత్తులతో శివ, కేశవులను అర్చించువారు ఖచ్చితంగా మోక్షాన్ని పొందుతారనడంలో ఎటువంటి సందేహం లేదు. పుష్కరాది తీర్థాలు నదులు, విష్ణాది దేవతలు తులసి దళాలతో నివసిస్తుంటారు. ఎన్ని పాపాలు చేసిన వాడైనా సరే శరీరానికి తులసి మట్టిని పూసుకుని మరణిస్తాడో .. వారిని చూసేందుకు కూడా యముడు భయపడతాడని పురాణాలు చెబుతున్నాయి.

జాతిపిత మహాత్ముడంటే
నాకెంతో ఇష్టం

పుసులూరి సతీష్, వ్యవసాయాధికారి, ఖమ్మం



ఇంటర్వ్యూ Interview

- ఖమ్మం వ్యవసాయం

చుక్క రక్తం చిందకుండా రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యపు పునాదులు కదల్చిన యోధుడు మహాత్మాగాంధీ అంటే నాకెంతో ఇష్టం. పల్లె, పట్టణం తేడాలేకుండా ప్రజలందరికీ అన్నం పెడుతున్న రైతన్న అంటే ఎంతో గౌరవం అంటున్నారు వ్యవసాయాధికారి పుసులూరి సతీష్. 'ఆంధ్ర జ్యోతి' ఆత్మీయ పలుకరింపుతో ఆయన మాట్లాడారు. ఆ ముచ్చట మీకోసం..

పొలం గట్లపై నడవడం గొప్ప అనుభూతి

వ్యవసాయమంటే నాకెంతో ఇష్టం. మాది వ్యవసాయ కుటుంబం కావడంతో సాగు పనుల్లో అనుభవం ఉంది. కలుపు తీసేటప్పుడు, నాటేసే సమయంలో రైతులు , కూలీలు అలసట మరవడం కోసం పాడే పాటలు ఎంతో బాగుంటాయి.

పీజీలో హిందీ నేర్చుకున్నా..

ఖమ్మం నగరంలోనే ఇంటర్ వరకు చదివా. డిగ్రీ, పీజీ ఉత్తర ప్రదేశ్‌లో పూర్తిచేశా. చౌదరి చరణ్‌సింగ్ వర్సిటీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ రోజులు మరువలేనివి. యూపీలో తప్పని పరిస్థితుల్లో హిందీ నేర్చుకున్నా. అక్కడి మిత్రులు ఇప్పటికీ టచ్‌లో ఉన్నారు.

ఏనుగెక్కినంత సంబరం

ఏఈవోగా మొదటి పోస్టింగ్ జీళ్లచెర్వులో వచ్చింది. తర్వాత బోనకల్ వెళ్లా. ప్రస్తుతం ఖమ్మం జిల్లాకేంద్రంలో పనిచేస్తున్నా. పోస్టింగ్ మొదటి రోజు హాజరుపట్టిలో సంతకం పెడుతున్నప్పుడు ఏనుగు ఎక్కినంత సంబరపడ్డా.

అమ్మా, నాన్న నాకు స్నేహితులు

నాన్నగారు వెంకటేశ్వర్లు, అమ్మ సులోచన ఎంతో ప్రోత్సహించారు. వారు నాతో స్నేహితుల మాధిరిగా ఉండేవారు. అ న్ని విషయాలు పంచుకునేవాడిని. ప్రతీ సమస్యను వారి సలహాలతోనే అధిగమించా.

జీవిత భాగస్వామి సహకారం

జీవన యానంలో తోడున్న నా సతీమణి శ్రీతులతి నా మొదటి శ్రేయోభిలాషి. ప్రతీ సందర్భంలో నేను ప్రత్యేకంగా కనిపించాలని కోరుకునే మంచి నేస్తం. సెలవు రోజుల్లో కుమారు చాణక్యతో గడపడం నాకెంతో ఇష్టం.

సమయం చాలా విలువైంది

యువత సమయం విలువను గుర్తించాలి. వృధా చేయకుండా ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవాలి.



రుచి ఎక్కువ.. కారం తక్కువ

పాలీహౌస్‌లో క్యాప్సికం సాగు ● ఏడాది పొడవునా దిగుబడి

వంటకమేదయినా పచ్చిమిర్చి వేస్తే ఆ రుచే వేరు. అదే పచ్చిమిర్చిని నేరుగా కూరగా వండితే.. ఆహా అనాల్సిందే.. అందుకు అనువైన క్యాప్సికం రకాలు ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాగవుతున్నాయి. కాలం ఏదయినా ఏడాది పొడవునా కాపు వచ్చేలా పలు రకాల క్యాప్సికం ను పాలీ హౌస్‌లలో పండిస్తున్నారు. సాధారణ వాతావరణ పరిస్థితులకు భిన్నంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం వల్ల అధిక దిగుబబడులు వస్తున్నాయని రైతులు అంటున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలతో సాంకేతిక విధానాలను అవలంబిస్తూ లాభాల బాటలో పయనిస్తున్నారు పలువురు ఔత్సాహిక అన్నదాతలు..



- అశ్వారావు పేట

క్యాప్సికం దీని శాస్త్రీయ నామం' క్యాప్సికమ్ యనమ్'. ఇది పొలనేసి కుటుంబానికి చెందినది. దీని పుట్టుక ఈశాన్యదక్షిణ అమెరికా. కారం తక్కువగా కూరగాయ పంటగా వాడుకలో ఉన్న మిర్చినే క్యాప్సికమ్. దీనినే సిమ్లామిర్చి, చెల్‌పెప్పర్, కూర మిరప , బెంగుళూరు మిర్చి అని కూడా పిలుస్తారు. ఇదే జాతికి చెందిన మిగతా వాటిని సుగంధ ద్రవ్యాలలో వాడుకోగా, దీనిని మాత్రం కూరగాయ పంటగా సాగుచేస్తారు. ఇందులో అధికంగా విటమిన్ ఏ, సీ ఉంటాయి. ఇవి ఆకుపచ్చ, ఎరుపు, నారింజ, పసుపు రంగుల్లో లభిస్తాయి.

పాలీహౌజ్‌లో ఏడాదంతా సాగు..

ఈ పంటను మన రాష్ట్రంలో రబీ సీజన్‌లో మెదక్, రంగారెడ్డి, హైదరాబాదు చుట్టుపక్కల ప్రాంతంలో పండిస్తున్నారు. కాని పాలిహౌస్, షేడ్‌నెట్‌లను ఉపయోగించి సంవత్సరమంత దీనిని సాగు చేయొచ్చు. పాలీహౌస్‌లో సాగు చేయడంవల్ల నాణ్యతగల కాయ మరియు ఉత్పత్తిని అధికంగా పొందవచ్చు. శీతాకాలం రాత్రి వేళల్లో 18-20 సెంటీగ్రేడ్, పగటిపూట ఉష్ణో గ్రత 21-28 సెం.గ్రేడ్ తేమశాతం 60-65శాతం ఉంటే ఈ పంటకు బాగా అనుకూలంగా ఉంటుంది.

నేలలు, మొక్క ఎంపిక

నీటి వసతిగల సారవంతమైన, మురుగునీటి సౌకర్యంగల అన్ని నేలలు ఈ పంటలకు అనుకూలం. చౌడు నేలలు పనికిరావు. ఎంచుకునే మొక్క చాలా ఆరోగ్యంవంతంగా ఎటువంటి చీడపీటల సమస్యలు లేకుండా ఎంచుకోవాలి. మొక్క వయస్సు 35-40 రోజులు ఉండాలి. మొక్క ఎత్తు 16-20 సెం.మీల పొడవులో ఉండాలి. మొక్క వేరు వ్యవస్థ చాలా దృఢంగా ఉండాలి. మొక్క నాటేసమయానికి మొక్కకు కనీసం 4-6 ఆకులు ఉండేలా చూసుకోవాలి.



క్యాప్సికమ్ రకాలు

కాలిపోర్నియ వండర్: కాయలు ఆకుపచ్చరంగులో ఉంటాయి. పంటకాలం 140-150 రోజులు. దిగుబడి ఎకరాకు 6-7 టన్నులు

అర్కబసంత్: కాయలు లేత పసుపురంగులో ఉంటాయి. పంటకాలం 125-140 రోజులు. ఎకరాకు 6-8 టన్నుల దిగుబడినిస్తుంది. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

అర్కగౌరవ్: ఇది బెంగుళూరుకు చెందిన రకం. లేతకాయలు. ముగురాకు పచ్చగా ఉండి, పూర్తిగా పెరిగిన దశలో నారింజరంగుకు మారుతాయి. కాయలు చాలా పెద్దవిగా ఉంటాయి. పంటకాలం 125-150 రోజులు. ఎకరాకు 6-8 టన్నుల దిగుబడి వుంటుంది. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

అర్కమోహిని: ఇదికూడ బెంగుళూరుకి చెందిన రకం. కాయలు ముదురాకు పచ్చరంగులో ఉంటాయి. కాయలు పండినప్పుడు ఎర్ర రంగుకు మారతాయి. కాయలు చాలా పెద్దవిగా ఉంటాయి. కాయబరువు 15-200 గ్రాములు. 120 రోజులు పంటకాలం. ఎకరాకు 6-8 టన్నులు దిగుబడి. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

గ్రీన్‌గోల్డ్ (హైబ్రీడ్): కాయలు ఆకుపచ్చరంగులో ఉంటాయి. ఖరీఫ్, రబీలకు అనువైనవి. వైరస్ తెగుళ్లను తట్టుకుంటుంది. దిగుబడి ఎకరాకు 8-10 టన్నులు. అత్యధిక దిగుబడులు 12-15 టన్నుల వరకు వస్తుంది.

భారత్ (హైబ్రీడ్): కాయలు ముదురాకు పచ్చగా ఉంటాయి. ఎకరాకు దిగుబడి 14-16 టన్నులు. ఇవి కాక మార్కెట్లో రకరకాల రంగులలో ఉన్న క్యాప్సికంను సాగు చేయవచ్చు.

మార్కెట్లో అందుబాటులో ఉన్న రకాలు

ఇందిర: ఇది ఆకుపచ్చరకం కాయ కొంచెము పొడవుగా ఉండి, 180 గ్రాముల బరువు ఉంటుంది. పంటకాలము 150 రోజులు.

పౌరబెల్లి: ఇది పసుపుపచ్చ రంగు రకము. కాయ సైజు పెద్దదిగా ఉండి, పొడవు, వెడల్పు సమానంగా ఉంటుంది.

బొంబె: ఇది ఎరుపు రంగు రకము. కాయ ఆకారము ఇందిర మాదిరగా ఉండి, చిన్నదిగా ఉంటుంది. దిగుబడి ఇందిర కన్న తక్కువ.



విత్తనమోతాదు, నారుమడి తయారీ

50 గ్రా. విత్తనాలు ఒక పాలిహౌస్ యూనిట్‌కు సరిపోతాయి. విత్తనాలు మార్కెట్లో 10 గ్రా. ప్యాకింగ్‌లో లభిస్తాయి. ఒక పాలిహౌస్(560 చ.మీ) విస్తీర్ణంకు సరిపడా నారు పెంచుటకు మీ. వెడల్పు, ఐదు మీ. పొడవుగల మూడు బెడ్స్ సరిపోతాయి. 45 రోజుల వయస్సున్న నారును సాధారణ పరిస్థితుల్లో అయితే సెప్టెంబర్ మాసంలో నాటుకోవాలి. నారుమడిని ఎత్తుగా చేసి 10 కిలోల పశువుల ఎరువు నాలుగు కిలోల వేపపిండి పోసి బాగా కలియబెట్టాలి. చ.మీ.కు 20 గ్రా. కార్బఫ్యూరాన్ గుళికలు వేస్తే రసం పీల్చు పురుగులు ఆశించవు. నాటిన 12 మరియు 20 రోజులకు ఒకసారి కాపర్ సంబంధిత శిలీంద్ర నాశమలతో నేల తడిచేలా పిచికారి చేసిన నారుమళ్లు తెగుళ్లను నివారించుకోవచ్చు.

చర్లలో మావోయిస్టుల పోస్టర్లు

● స్థానికులకు హెచ్చరికలు.. మన్యంలో కలకలం



చర్లలో కనిపించిన మావోయిస్టుల వాల్ పోస్టర్లు

చర్ల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రలంలోని స్థానిక ఎంఈవో కార్యాలయం ఎదుగా ఆదివారం ఉదయం మావోయిస్టు వాల్ పోస్టర్లు వెలిశాయి. చర్ల, శబరీ ఏరియా కమిటీ పేరుతో ఉన్న ఆ పోస్టర్లలో చర్లలోని పలువురికి హెచ్చరికలు జారీ చేశారు. హరిత హారాన్ని వ్యతి రేకించి పోడుబూముల్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. అమాయక ఆదివాసీలపై జరుపుతున్న అక్రమ అరెస్టులను ఖండించాలని కోరారు. భూస్వామ్యులు హస్తగతం చేసుకున్న వీరాపురం, మొగళ్ళపల్లి, కొత్తూరు, గొంపల్లి, లింగాపురం, కొత్తపల్లి కోరెగడ్డ భూములను ప్రజలకు అప్పగించాలని అన్నారు. యడారి భూపతి కుటుంబీకులు దళిత, గిరిజన మహిళల పట్లకొనసాగిస్తున్న అరాచకాలు మానుకోవాలని, అంగబలం, అర్థబలం ఉందన్న అహంకారంతో భూపతి కుటుంబీకులు ప్రజల పట్ల అహంకార పూరిత చర్యలకు పాల్పడుతున్నారు ఈ వైకరి మానుకోవాలని హెచ్చరించారు. జవ్వాది రవి కి కూడా ఇది వర్తిస్తుందని తెలిపారు. కోరెగడ్డ భూముల విషయంలో సీపీఐ అడ్డగర్ల తాతాజీ, కల్లూరి వెంకటేశ్వర్లు కొత్తపల్లి గ్రామస్థులను బెదిరించి, భయపెట్టి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని వాటిని వెంటనే గ్రామస్థులకు పంచాలని ఇది తాతాజీకి చివరి హెచ్చరికని పేర్కొన్నారు. వడ్డీ వ్యాపారస్తులు అధిక వడ్డీలు మానుకోవాలని,పోలీస్ స్టేషన్ల నిర్మాణాలను నిలిపివేయాలని, ఈ పనిని టీఆర్ఎస్ భాధ్యతగా తీసుకోవాలని లేదంటే పార్టీ తగు చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

వణుకుతున్న అన్నపురెడ్డిపల్లి

● ఎనిమిదేళ్ల బాలుడికి డెంగ్యూ లక్షణాలు

● వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్థుల డిమాండ్



డెంగ్యూలక్షణాలున్న బాలుడు

అన్నపురెడ్డిపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో జ్వరాల బారినపడి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి చేందిన ఎనిమిదేళ్ల ఇజ్జగిరి శశిధర్‌కు డెంగ్యూ లక్షణాలు వున్నాయని ప్రైవేటు వైద్యులు చెప్పడంతో ఆ కుటుంబ సభ్యులు అందోళన చెందుతున్నారు. శశిధర్‌కు వారం రోజుల నుంచి జ్వరం కీళ్ళ నోప్పులు, నీరసం లాంటి లక్షణాలు వున్నాయి. స్థానిక ప్రైవేటు వైద్యుని వద్ద చికిత్స పోందినా జ్వరం తగ్గకపోవడంతో ఖమ్మం తరలించారు. ఖమ్మంలోని చేసిన వైద్యపరిక్షల్లో డెంగ్యూ లక్షణాలు వున్నట్లు తెలిపారని శశిధర్ తండ్రి సత్యానారాయణ తెలిపారు. గ్రామంలో ఇంటికోకరు జ్వరాల బారిన పడి మంచం పట్టారు. యర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు స్థానికంగా వుండకపోవడంతో జ్వర పీడితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గతంలో గ్రామంలో 300మందికి పైగా జ్వరాల బారినపడి ముగ్గురు మృతి చెందిన సంఘటనలు వున్నాయి. ఆ సమయంలో కలెక్టర్ అప్పటి మంత్రులు గ్రామాన్ని సందర్శించి వారం రోజుల పాటు వైద్యశిబిరాలు నిర్వహించి మెరుగైన చికిత్సలు అందించిన విషయం తెలిసిందే. తిరిగి అటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా గ్రామంలో వైద్యశిబిరాలు ఎర్పాటు చేసి జ్వరాలను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై యర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ సూపర్ వైజర్ రామారావుని వివరణ కోరగా బాలుడికి డెంగ్యూలక్షణాలు వున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఎలిసా పరిక్షలు నిర్వహిస్తేనే డెంగ్యూ వ్యాధిగా నిర్ధారించవచ్చున్నారు. జ్వర లక్షణాలు వున్న బాధితులు ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలీసా పరిక్షలు చేయించుకునే అవకాశం వుందన్నారు. జ్వరాలపై గ్రామంలో వైద్యశిబిరం ఎర్పాటు చేస్తామని అన్నారు.

సింగరేణి ఎన్నికలు ప్రతిష్టాత్మకం

గెలిచి తీరాలి: సీఎం కేసీఆర్, ఎంపీ కవిత

కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం

ఇల్లెందు: ఆరు జిల్లాల పరిధిలో విస్తరించిన సింగరేణి కాలరీస్ కార్మిక సంఘాల ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్)ను గెలిపించాలని సీఎం కేసీఆర్, నిజామాబాద్ ఎంపీ, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సింగరేణి ఎన్నికలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి ప్రాంతాల్లో యూనియన్ పరిస్థితిని, నాయకుల పని తీరును కార్మికవర్గం ఆకాంక్షలను సమావేశంలో ఎంపీ కవిత అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సమావేశంలో సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోల్‌బెల్ట్ ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో విజయం సాధించేందుకు, ప్రచార కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిసింది. శనివారం తెలంగాణభవన్‌లో జరిగిన టీఆర్ఎస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సైతం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, సింగరేణి ఎన్నికలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. సింగరేణిలో టీబీజీకేఎస్‌ను గెలిపించేందుకు ఎమ్మెల్యేలు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో ఎంపీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతారాంనాయక్, బాల్కాసుమన్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, దుర్గం చిన్నయ్య, నల్లాల ఓదెలు, నడిపెల్లి దివాకర్‌రావు, సోమారపు సత్యనారాయణ, జలగం వెంకట్‌రావు, పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు, వ్యభిచారుల అరెస్ట్

టాస్క్‌ఫోర్స్ దాడుల్లో పట్టుబడిన పలువురు

ఖమ్మం క్రైం: టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆదివారం జరిపిన దాడుల్లో పలువురు పేకాట రాయుళ్ల వ్యభిచారులు పట్టుబడారు. ఖమ్మం నగరంలోని సంభాని నగర్‌లో ఒక వ్యభిచార గృహంపై దాడి చేసి ఒక విటుడితోపాటు ఒక మహిళను, వ్యభిచార గృహ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు.. కాగా మరో దాడిలో వీడీవోస్ కాలనీలో పేకాట ఆడుతున్న అయిదుగురిని అదుపులోకి తీసుకున్నారు.. వీరినుండి అయిదు సెల్‌ఫోన్లతోపాటు రూ.5500 నగదును స్వాధీనం చేసుకున్నారు. వ్యభిచార నింది తులను వన్‌టౌన్‌కు, పేకాట నిందితులను టూటౌన్‌కు అప్పగించారు. త్రీటౌన్‌లో మరో ఘటన లో పోలీసులు ఐదుగురు వ్యభిచారులు ముగ్గురు విటులను అరెస్ట్ చేశారు. గాంధీచౌక్‌లో గణేష్ హోటల్‌లో పేకాడుతున్న ఎని మిది మందిని అరెస్టుచేసి రూ.22వేలు స్వాధీనం చేసుకున్నారు.

వ్యభిచార గృహాలపై పోలీసులు దాడులు

ఖమ్మంరూరల్: ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని వెంకటగిరి పంచాయతి పరిధిలోని కోటనారాయణపురం గ్రామంలోని వ్యభిచారగృహాలపై ఆదివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. పోలీసులు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న విటులు పరారయ్యారు. వ్యభిచార గృహా నిర్వాహకులు తాటిపల్లి శ్రీనివాస్, అరుణలను పోలీసులు అరెస్టు చేశారు.

నిధుల కోసం పోరాటానికి సిద్ధం కావాలి

● సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింపుల



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

ఖమ్మం కలెక్టరేట్: ప్రజలచేత ఎన్నికై ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించే సర్పంచ్‌లు కేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారని విధులు- నిధుల కోసం ప్రభుత్వంపై పోరాటం కోసం సిద్ధం కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి కోరారు. ఆదివారం ఖమ్మంలో కెమిస్ట్ భవనంలో సర్పంచుల సన్నాహక సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు బెల్లంశ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాలు, గ్రామాల నుంచి సర్పంచులు హాజరయ్యారు. సమా వేశంలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సర్పంచుల ఆత్మగౌర వాన్ని దెబ్బతీసే విధంగా జాయింట్ చెక్‌పవర్‌ను ప్రవేశపెట్టా యన్నారు. అసలే నిధులు లేక నీరసపడిపోతున్న పంచాయతీ పాలన చెక్‌పవర్‌ను రద్దుచే యడం ద్వారా మరింత కుంగదీసినట్లైందన్నా రు. సమావేశంలో తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మెటంపల్లి పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులు పూస్కూరు అశోక్‌రావు, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్దార్థతో పాటు జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాసరావు, తదితరులు పాల్గోన్నారు.

'సేవాభావంలో మదర్ థెరిస్సా ఆదర్శం'

భద్రాచలంటౌన్: సమాజానికి సేవ అందించడంలో మదర్‌థెరిస్సా అందరికీ ఆదర్శమని మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాల చైర్మన్ తోటమళ్ల బిక్షం అన్నారు. ఆదివారం కళాశాల ఆవరణలో మదర్‌థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు, కళాశాల కరస్పాండెంట్ తోటమళ్ల ప్రభాకర్, కళాశాల డైరెక్టర్ తోటమళ్ల వెంకటరమణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

భద్రాచలం అధికారుల సమాచారం

ఐటీడీఏ పీవో	9490957005
డీఎఫ్‌వో	9440810081
ఆర్డీవో	9849906091
దేవస్థానం ఈవో	9491000638
దేవస్థానం ఏఈవో	7660007676
దేవస్థానం డీఈ	7660007686
సీఆర్‌వో	7660007671
టీటీడీ	7660007674
డీఎస్పీ	9440795319
సీఐ	9440795320
ఎస్సై	9440795323
ట్రాఫిక్ ఎస్సై	9912785527
ఆసుపత్రి సూపరింటెండెంట్	8008553204
డీఎల్‌పీవో	9985179613
తహసీల్దారు	9849906089
ఎంపీడీవో	9440906953
ఎంఈవో	7396210552
పీఆర్ ఈఈ	9949995348
పీఆర్ డీఈ	9440303549
ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ	9491891268
ట్రాన్స్‌కో డీఈ	9440811508
ట్రాన్‌కో ఏడీఈ	9440811534
ట్రాన్స్‌కో ఏఈ	9440811553
ఫోర్‌మెన్	9493546483
లైన్ ఇన్‌స్పెక్టర్	9493546484
ఫ్యూజ్ ఆఫ్ కాల్	9491075330
ఆర్టీసీ డీఎం	9959225960
ఆర్టీసీ ఎంక్వైరీ	9959225987
పంచాయతీ కార్యదర్శి	9642324789



నిమజ్జనం ప్రారంభం

- బుజ్జి విగ్రహాలతో చిన్నారుల సందడి
- భారీ బందోబస్తు

భద్రాచలం: భద్రాద్రిలో గణేష్ నిమజ్జనాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. శుక్రవారం ప్రారంభమైన గణేష్ నవరాత్రుల్లో భాగంగా మూడో రోజైన ఆదివారం నుంచి నిమజ్జన నిర్వహించడం ఆనవాయితీ. భద్రాచలంలోని గోదావరి ఒడ్డుకు భద్రాచలంతోపాటు సమీప ప్రాంతాల్లోని గణేష్ విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం భక్తులు తీసుకొచ్చారు. ఊరేగింపు కోలాహలంగా కరకట్టపై భక్తులు జై బోలో గణేష్ మహారాజ్ అంటూ ముందుకు సాగారు. అనంతరం నిమజ్జన ఘాట్‌లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈసారి గణేష్ నిమజ్జనం సందర్భంగా పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే అన్ని శాఖల సమన్వయంతో ఎటువంటి లోపాలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు.





శక్తి పీఠాలకు పూజలు

భద్రాచలం: భద్రాచలంలోని ఇం దిరాగాంధీ సెంటర్లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భా గంగా ఆదివారం రాత్రి 21 రూపాల్లో అమ్మవారి శక్తి పీఠాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి, అమ్మవార్లతో కలిపి 18 శక్తిపీఠ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి.. పూజలు నిర్వహించారు. కాకరాల సుబ్రహ్మణ్య శర్మ అష్టాదశ పీఠాల ఆవిర్భావం, వాటి ప్రాశస్త్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.





జీవో 54 కాపీలు దహనం

భద్రాచలంటౌన్: గోండ్వాన సంక్షేమపరిషత్ (జీఎస్పీ) ఆధ్వర్యంలో ఆదివారం జీవో నెం.54 కాపీలు దహనం చేశారు. జీఎస్పీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట కొనసాగుతున్న దీక్షలు ఆదివారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. స్వయం పాలన హక్కుగా ప్రకటించినప్పటికీ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని జీఎస్పీ రాష్ట్ర కన్వీనరు విమర్శించారు. ఎస్ఎంహెచ్‌లను రద్దు చేస్తూ జీవో నెం.54ను రూపొందించడం విడ్డూరమన్నారు. గిరిజనుల మాతృ సంస్థలోనే గిరిజనుల స్వయం పాలనకు చుక్కెదురవడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సరిత, సాయి దీప్తి, మాధవి, గాయత్రి, విజయకుమారి, గడ్డం వెంకన్నబాబు, గొగ్గెల రాజేష్, అశోక్, శ్రావణి, సవలం శరణ్య పాల్గొన్నారు.



జీవో కాపీలను దహనం చేస్తున్న దృశ్యం

టీఎన్‌జీవో జిల్లా కమిటీ ఎంపిక

భద్రాచలంటౌన్: తెలంగాణ నాన్‌గెజిటేడ్ ఆఫీసర్స్ (టీఎన్‌జీవోస్) జిల్లా నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. శనివారం కేంద్ర ఎన్నికల కమిటీ పరిశీలకులు ఉపేందర్‌రెడ్డి పర్యవేక్షణలో ఎంపిక జరిగింది. టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడిగా అమరనేని రామారావు, ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణను ఎంపిక చేశారు.

ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారు

భద్రాచలం: టీఎన్‌జీవో భద్రాద్రి జిల్లా కార్యవర్గ ఎన్నికలను పూర్తి అపహాస్యం చేసే విధంగా నిర్వహించారని టీఎన్‌జీవో డివిజన్ అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు అన్నారు. భద్రాచలంలో ఆదివారం జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ముగియక ముందే తమ కమిటీయే గెలిచిందని సొంతంగా ప్రకటించుకున్న అధ్యక్ష అభ్యర్థి అమిర్నేని రామారావును సంఘం నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. సోమవారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించి ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉండగా ఒక రోజు ముందే గెలిచినట్లుగా ప్రకటన విడుదల చేయడం సరికాదన్నారు.

ఐదు పంచాయతీలను భద్రాద్రిలో కలపాలని దీక్ష

భద్రాచలంటౌన్: ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను భద్రాచలం మండలంలో కలిపి తెలంగాణలో కొనసాగించాలని కోరుతూ.. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో బహుజన సంక్షేమపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నిరాహారదీక్ష నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి బీఎస్పీ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏవీ రావు మాట్లాడుతూ ఆ ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం విలీనం చేయకపోతే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బహుజన సంక్షేమపరిషత్ నిరాహారదీక్షలు చేయడం ఖాయమన్నారు. ఈ దీక్షల్లో బీఎస్పీ నాయకులు ఏవీ రావు, దున్నా ధర్మయ్య, తిలకా ధన్‌రెడ్డి, వడ్డాది విజయకుమార్, బర్ల రాము, సోమనౌతు నవీన్, చర్ల రమాదేవి, అర్ద రమాదేవి దీక్షల్లో కూర్చొన్నారు. దీక్షలకు బీజేపీ, యూత్ కాంగ్రెస్, టీఆర్ఎస్ మద్దతు తెలిపాయి.



దీక్షలను ప్రారంభిస్తున్న దృశ్యం

హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం: ఏవీపీఎస్

భద్రాచలంటౌన్: ఆదివాసీల చట్టాలను, హక్కులను కేసీఆర్ ప్రభుత్వం కాలరాస్తూ ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తోందని ఆదివాసీ సంక్షేమపరిషత్ జిల్లా అధ్యక్షుడు సోయం కామరాజు ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో సంఘం జిల్లా జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలకు అన్యాయం చేస్తూ ఎస్టీలు గాని లంబాడీలకు పెద్దపీటల వేసి ఆదివాసీల అంతానికి కేసీఆర్ పూనుకున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల సురేష్, కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య

చర్ల: చర్ల మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. స్థానిక బీఎస్ రామయ్య భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్గత రహదారులను నిర్మించాలని, డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచాలని కోరారు. అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మరుగుదొడ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, రవికుమార్, యేసురత్నం, కారం నరేష్, రాంపండు, చుక్కయ్య, ముత్యాలరావు, నాగరత్నం, లంకా వెంకట్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

30 నుంచి మండలస్థాయి పాఠశాలల క్రీడలు

అశ్వాపురం: మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ఈ నెల 30 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు మల్లెలమడుగు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.భూలక్ష్మి ఆదివారం తెలిపారు. మల్లెలమడుగు జడ్పీ హైస్కూల్‌లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అండర్-14, అండర్-17 బాల బాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లోపాల్గొనే విద్యార్థులకు ఉచిత భోజన, వసతి కల్పించనున్నట్లు తెలిపారు.

సినిమాలు

మణుగూరు

● సత్యభాస్కర	ఆనందోబ్రహ్మ
● సీతారామ	ఫిదా

బూర్గంపాడు మండల అధికారుల సమాచారం

తహసీల్దారు	: 9701346978
ఎంపీడీవో	: 9440906945
ఎంఈవో	: 9848483340
పాల్వంచ సీఐ	: 9440795373
ఎక్సైజు సీఐ	: 9440902683
ఎస్సై	: 9440795316
సీడీపీవో	: 7095556815
వ్యవసాయాధికారి	: 7288894257
విద్యుత్తు ఏఈ	: 9440811565
అటవీశాఖ డిప్యూటీ రేంజర్	: 9000103291
ఈజీఎస్ ఏపీవో	: 7095502039
మండల ఏఈ	: 9440766147
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	: 7995660302

ఆకర్షిస్తున్న మండపాలు

● పలు చోట్ల అన్నదానాలు ● వివిధ రూపాల్లో పూజలు


వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెట్టింగ్


కూరగాయల మార్కెట్ వద్ద..


మట్టి వినాయకుడిని తీసుకొస్తున్న విద్యార్థులు

మణుగూరు రూరల్: వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలో వేసిన గణేష్ ఉత్సవ మండపాలు భక్తులను ఆకర్షిస్తున్నాయి. మండపాల్లో ఏర్పాటు చేసిన దేవుళ్ల విగ్రహాలు, ఆలయాలను తలపించే విధంగా మండపాల సెట్టింగ్‌లు, మండపాల వద్ద నిత్యం భక్తిపాటలు భక్తులను పరవశింప జేస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటోంది. ఆదివారం పలు ప్రాంతాల్లో మూడురోజుల పాటు మాత్రమే ఉత్సవాలను నిర్వహించి.. చివరి రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంల ఎదుట తొలిసారి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపంలో అన్నదానం నిర్వహించారు. శ్రీరాం నగర్ ప్రాంతంలోని మండపం, అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు.

మట్టి గణపతికి ఘనంగా నిమజ్జనం

బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు నెలకొల్పిన మట్టి గణపతిని ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. శుక్రవారం వినయక చవితి సందర్భంగా రాజీవ్ గాంధీనగర్‌లోని బీసీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల విద్యార్థులు పాఠశాలలో మట్టి వినయక ప్రతిమను నెలకొల్పారు. విగ్రహానికి మూడు రోజులపాటు పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మట్టి వినాయకులను పూజించాలని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ సూచించారు.

ఉట్టికొట్టిన యువకులు

కరకగూడెం: మండల కేంద్రంలోని పెరికవాడలో ఏర్పాటు చేసిన శ్రీ వరిసిద్ధ వినాయక మండపం వద్ద మూడు రోజుల పాటు పూజలు అందుకున్నా గణపయ్యకు ఆదివారం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.


ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం..




వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సెట్టింగ్‌లు

మునిసిపాలిటీ అంతటా పైప్‌లైన్ వేయాలి: కాంగ్రెస్


మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

మణుగూరు: మణుగూరు మునిసిపాలిటీలోని అన్ని ప్రాంతాల్లో మంచినీటి పైపులైను వేసి ఇంటింటికి నీరు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు పోశం నర్సింహారావు, మండల, పట్టణ అధ్యక్షులు ఈరెల్లి సత్యనారాయణ, యాదగిరిగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన కార్యర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నాడు మునిసిపాలిటీలోని ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు ఎమ్మెల్యే గా రేగా కాంతారావు రూ.25 కోట్లు ప్రపంచ బ్యాంక్ నిధులను మంజూరు చేయిస్తే.. ప్రస్తుత ఎంపీ, ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్ల నేటికీ పనులు పూర్తవడంలేదన్నారు. ఇంకా మునిసిపాలిటీ పరిధిలోని బాపనకుంట, మంగలి కట్ట, విఠల్‌రావునగర్, పాతమణుగూరు ప్రాంతాల్లో నేటికి పైపులైన్ నిర్మాణం జరగలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడి వెంటనే పనులు పూర్తిచేయాలని కోరారు. సమావేశంలో నాయకులు డేగల రమణ, ముద్దంగుల కృష్ణ, తూపాడి శ్రీను, వుల నర్సింహారావు, బాబ్‌జాని, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

జీవోలతో మునిసిపల్ ఎన్నికలు నిర్వహించలేరు

● ఆదివాసీ సేన నియోజకవర్గ నేత గోపీశంకర్

మణుగూరు రూరల్: మణుగూరు మునిసిపాలిటిలో కేవలం జీవోల ద్వారా ఎన్నికలను నిర్వహించలేరని, అలా చేస్తే అది కోర్టు ధిక్కరణ అవుతుందని ఆదివాసి సేన నియోజకవర్గ కో-కన్వీనర్ కుంజా గోపిశంకర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల వ్యవహారం హైకోర్టు పరిధిలో ఉందన్నారు. తాము ఎన్నికలకు వ్యతిరేకం కాదనీ, కేవలం మునిసిపాలిటికి మాత్రమే వ్యతిరేకమన్నారు. కార్యక్రమంలో కొర్సా ఆనంద్, శివ, గణపతిరావు, వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు ఆదివాసీలకే కల్పించాలి

● తుడుందెబ్బ అధ్యక్షుడు కోటి

మణుగూరు రూరల్: సింగరేణి సంస్థలోని బ్యాక్‌లాగ్ పోస్టులను వందశాతం ఆదివాసీలకే కేటాయించాలని తుడుందెబ్బ డివిజన్ ఆధ్యక్షుడు ఆలెం కోటి డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన ఆదివాసీ విద్యార్థి, తుడుందెబ్బ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ విషయంలో సింగరేణి సంస్థ, ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఆర్టికల్ 342, జీవో నెంబర్ 3 ప్రకారం అన్ని శాఖలలో ఏజెన్సీ ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టుల కేటాయింపులో జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పోలెబోయిన రాజు, జోగా అశోక్, పి శ్రీకాంత్, పవన్, సుతారి వెంకన్న, రాంమూర్తి, ఎట్టి భద్రమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోటి

రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి

గుండాల: మద్యం మత్తులో యువకుడు మృతిచెందాడు. మండలంలోని కాచనపల్లి అడవుల్లో ఆదివారం ఈ సంఘటన జరిగింది. ములకలపల్లి మండలానికి చెందిన తాటి రాజబాబు (30) గుండాల మండలంలోని బాటన్ననగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. అక్కడ పని చూసుకొని.. ద్విచక్ర వాహనంపై ములకలపల్లి నుంచి గుండాల మండలానికి వస్తుండగా.. ప్రమాదానికి గురయ్యాడు. మద్యం మత్తులో ఉన్న రాజబాబు, వాహనంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు. ఆ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన రాజబాబును 108 వాహ నంలో ఇల్లెందు ఏరియా వైద్యశాలకు తర లించారు. అప్పటికే అతడు మృతిచెందాడని వైద్యులు తెలిపారు.

పర్ణశాలను సందర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే


ఆలయంలో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే రమేష్

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల రామాలయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి.. ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం కుటీరాన్ని సందర్శించి స్థల పురాణాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు రాఘవాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వర్ష పాత పద్ధతి!

కొత్త మండలాల్లో బిగించని పరికరాలు

పాత మండలాల లెక్కలే ప్రాతిపదిక

అశాస్త్రీయ విధానంతో అన్నదాతలకు నష్టాలు

అధికారులు చొరవ చూపితేనే ఫలితం

సుజాతనగర్/కరకగూడెం: జిల్లాలో వర్షపాతం నమోదుకు సంబంధించి పాత పద్ధతే కొనసాగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 41 మండలాల్లో వర్షపాతం నమోదుకు పరికరాలు ఉండేవి. వాటి ద్వారా ఎంత వర్షపాతం నమోదైందో తెలుసుకునే వీలుండేది. జిల్లాల విభజనలో భాగంగా ఖమ్మం నుంచి విడివడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ఆవిర్భవించింది. మొదట్లో 17 మండలాలు ఉండగా.. కొత్తవాటితో కలిపి ఆ సంఖ్య 23కు చేరుకొంది. ఇంత వరకూ బాగానే ఉన్నా.. జిల్లాలో వర్షపాత నమోదుకు సంబంధించి పాత మండలాలనే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. కొత్త మండలాల్లో పరికరాలు ఏర్పాటు చేయకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

రైతులకు నష్టం..

వాతావరణ పరిస్థితుల ఆధారంగానే రైతులు సాగుకు ఉపక్రమిస్తారు. జిల్లాలో ఇప్పటికీ మెజార్టీ వ్యవసాయం వర్షాధారంగా సాగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. వర్షపాతానికి సంబంధించి కచ్చితమైన సమాచారం ఉంటేనే రైతులకు మేలు జరుగుతుంది. అశాస్త్రీయ లెక్కలతో అన్నదాతలు నష్టపోయే ప్రమాదముంది.

పరిహారంలో చిక్కు

అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు పంటలు నష్టపోతుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పరిహారాలు ఇస్తుంటాయి. జరిగిన నష్టాన్ని గ్రామాలు, మండలాలను యూనిట్‌గా తీసుకుంటాయి. ఇలాంటి సమయంలో వర్షపాతం నమోదు తప్పనిసరి. ఇలా జరగని క్రమంలో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముంది. వారు అధికారులను నిలదీసేందుకు కూడా కారణం ఉండదు. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగాయి. అధికారులకు ఉన్నతాధికారులు మొట్టికాయలు వేసినా పరిస్థితిలో మార్పు లేకపోవడం గమనార్హం. గ్రామం, మండలం యూనిట్ లెక్కలు తెలియని రైతులు పరిహారం అందక బిక్కుబిక్కుమంటున్నారు. ఇదీ పరిస్థితి అని వివరించే తీరిక అధికారులకు లేకపోవడం వారి నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది.

కరువు లేదా?

మొన్న, నిన్న వర్షాలు మినహాయిస్తే కరకగూడెం, అశ్వాపురంలో సరైన వానలే కురవలేదు. కానీ అధికారులు మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షం కురిసిందని ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారు. ఆగస్టు మినహాయిస్తే జూలై మాసం మొత్తంలో జిల్లాలో ఆరు రోజులే మాత్రమే వర్షం కురిసింది. అది కూడా కొన్ని మండలాల్లో ఎక్కువ. మిగతా మండలాల్లో అది కూడా లేదు. ఉదాహరణకు జూలై 1 నుంచి ఆగస్టు 14 వకు జిల్లాలో 603 మిల్లీమీటర్ల వర్షం కురవాలి. కురిసింది 690 మిల్లీమీటర్లు. ఇది అధికారులు ప్రభుత్వానికి పంపిన నివేదికలో పేర్కొన్నది.

ఈ ప్రకారం చూసుకొంటే జిల్లాలో ఏ మండలంలోనూ కరువు లేదు. అది అధికారులే తేల్చారు. దీని వల్ల ప్రభుత్వానికి తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న స్పృహ అధికారులకు లేకపోవడం శోచనీయం.

చొరవ చూపిస్తేనే..

జిల్లాలో కొత్తగా ఆరు మండలాలు ఏర్పడ్డాయి. కొత్తగూడెం నుంచి చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, గుండాల నుంచి ఆళ్లపల్లి, పినపాక నుంచి కరకగూడెం, చంద్రుగొండ నుంచి అన్నపురెడ్డిపల్లి మండలాలు ఏర్పడ్డాయి. ఇంత వరకు బాగానే ఉన్నా ఇక్కడ వర్షపాతం నమోదు చేసే పరికరాలు ఏర్పాటు చేయలేదు. ఫలితంగా పాత మండలాలనే ప్రాతిపదికగా వర్షపాతం నమోదు చేస్తున్నారు. ఇటీవల చంద్రుగొండలో భారీ వర్షం కురిసింది. అదే మండలం నుంచి కొత్తగా ఏర్పడిన అన్నపురెడ్డిపల్లి మండలంలో చినుకు కూడా కురవలేదు. అధికారులు మాత్రం చంద్రుగొండ ప్రాతిపదికగా అన్నపురెడ్డి మండలంలోనూ వర్షం కురిసిందని నివేదిక ఇచ్చారు.

గ్రామం ప్రాతిపదికైతే..

బీమా పథకాలకు సంబంధించి ప్రభుత్వాలు పరిహారాన్ని మండలం, గ్రామం యూనిట్లుగా రైతులకు అందజేస్తాయి. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో గ్రామంలో కూడా వర్షపాతం నమోదు చేసే పరికరాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ఎందుకంటే ఒక్కో మండలం పరిధిలో 15 నుంచి 20 గ్రామాలుంటాయి. ఒక గ్రామంలో వాన పడితే మరో గ్రామంలో కురవాలని లేదు. ఇలాంటి తరుణంలో గ్రామాల్లో పరికరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

తెరపైకి విద్యుత్ ప్రీపెయిడ్

● ఎన్పీడీసీఎల్‌లో సరికొత్త ప్రయోగం

భద్రాచలం: నార్తరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ పరిధిలోని జిల్లాల్లో ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. దీని ద్వారా ఎన్పీడీసీఎల్‌కు ముందస్తుగా రూ.కోట్లల్లో నగదు రావడంతో పాటు మొండి బకాయిల సమస్యకు చెక్ పడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పరిధిలో గృహావసరాల కనెక్షన్లు 2,72,987, పారిశ్రామిక కనెక్షన్లు 1,396, వ్యవసాయ కనెక్షన్లు 29,951, వాణిజ్యపరమైన కనెక్షన్లు 25,990, ఇతర కనెక్షన్లు 5,911తో కలిపి మొత్తం 3,36,235 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇంత కాలం వీటికి సాధారణ మీటర్లను ఏర్పాటు చేయడంతో ప్రతి నెలా వచ్చే రీడింగ్ ఆధారంగా బిల్లులు వసూలు చేస్తున్నారు. ఈ సమయంలో అన్ని కేటగిరీల్లో విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఈనేపథ్యంలో నష్ట తీవ్రతను గుర్తించి సంస్థకు లాభదాయకంగా ఉండేలా ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.

తొలి విడతగా ప్రభుత్వ రంగ సంస్థల్లో

జిల్లాలో తొలి విడతగా ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రీపెయిడ్ మీటర్లను డిస్కం అధికారులు అమర్చాలని నిర్ణయించారు. జిల్లాలో భద్రాచలం ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసు(ఈఆర్‌వో) పరిధిలో 1,023 ప్రభుత్వరంగ సంస్థల కనెక్షన్లున్నాయి. కొత్తగూడెం ఈఆర్‌వో పరిధిలో 483, ఇల్లెందు ఈఆర్‌వో పరిధిలో 174 మొత్తం కలిసి 1,680 కనెక్షన్లు ఉన్నాయి. వీటికి ప్రీ-పెయిడ్ మీటర్లను ఈ నెలాఖరు లోపు కాని లేదా సెప్టెంబరు మొదటి వారంలో గాని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైందని ఎన్పీడీసీఎల్ ఎస్‌ఈ సురేందర్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

ఇకపై మొండి బకాయిలకు చెక్......

ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుతో మొండి బకాయిలకు శాశ్వతంగా చెక్ పడనుంది. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వరంగ సంస్థల నుంచి ఏటా రూ.కోట్లలో బకాయిలు పేరుకుపోతుండటంతో అది ఎన్పీడీసీఎల్‌కు తలనొప్పిగా మారింది. విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో ఏటేటా ఏరియర్స్ రూపంలో బకాయిలు పేరుకుపోతున్నాయి. ఈ క్రమంలో సంబంధిత ప్రభుత్వ రంగ సంస్థ లేదా కార్యాలయం విద్యుత్ సరఫరా నిలిపివేస్తే ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఒత్తిళ్లతో పునరుద్ధరిస్తున్నారు. బకాయిల వసూళ్లలో ఎటువంటి పురోగతి ఉండటం లేదు. ఇలాంటి పరిస్థితులను అధిగమించేందుకు ప్రీపెయిడ్ మీటర్లు ఎంతో దోహదం చేస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు చేసే ముందు జిల్లాలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, కార్యాలయాలు తమ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించాలి. అనంతరం వాటికి ప్రీపెయిడ్ మీటర్లను ఎన్పీడీసీఎల్ సిబ్బంది అమరుస్తారు.

వృథాను నివారించేందుకు సరైన మార్గం

గృహావసరాలు, పారిశ్రామిక, వాణిజ్య సంస్థల్లో విద్యుత్తును దుర్వినియోగం చేస్తున్నారు. తెలిసీతెలియక చేస్తున్న విద్యుత్ దుబారాను నివారించేందుకు ప్రీపెయిడ్ మీటర్ల విధానం దోహదపడనుంది. వీటి ఏర్పాటు ద్వారా నెలకు సంబంధిత సర్వీసు వారు ఎంత మేరకు విద్యుత్‌ను వినియోగిస్తున్నారో గుర్తించి అంత మేరకు ముందుగానే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ఈ సమయంలో వేసుకున్న నగదు అయిపోయే పరిస్థితి సమీపిస్తుంటే ఇందుకు సంబంధించి అప్రమత్తం చేస్తుంది. దీంతో మళ్లీ రీ చార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది.

30న మండల స్థాయిలో సెమినార్: డీఈవో

కొత్తగూడెం అర్బన్: విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం బెంగుళూరు, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యూకేషన్ రీసెర్చ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్టీ) సంయుక్తంగా నిర్వహించే సెమినార్ మండల స్థాయిలో ఈ నెల 30న నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవచారి ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛభారత్ రోల్ ఆఫ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రామిసెస్ అండ్ చాలెంజెస్ అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నారని తెలిపారు. ప్రథమ, ద్వితీయ విజేతల వివరాలు డీఈవో కార్యాలయంలో అందచేయాల్సిందిగా మండల విద్యాశాఖాధికారులను (ఎంఈవో) కోరారు. సెప్టెంబర్ మొదటి వారంలో కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి సెమినార్ జరుగుతుందన్నారు. వివరాల కోసం 9247296012 సెల్ నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ సెమినార్‌లో పాల్గొనడానికి అర్హులు.

సింగరేణి ఎన్నికల్లో పొత్తు పొడిచింది

● ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల నడుమ కుదిరిన ఒప్పందం

ఇల్లెందు: సింగరేణి కాలరీస్‌లో ఆరో పర్యాయం జరుగుతున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. అక్టోబర్ 5న జరుగనున్న సింగరేణి ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)కి మద్దతు ఇచ్చేందుకు ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ నాయకత్వం అంగీకరించింది. హైదరాబాద్‌లో 26, 27వ తేదీల్లో రెండు కార్మిక సంఘాలకు చెందిన అగ్రనాయకులు జరిపిన సమావేశంలో ఈ మేరకు అవగాన కుదిరినట్లు సమాచారం. ఈ చర్చల్లో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సింగరేణి విభాగం నాయకులు జనక్ ప్రసాద్, త్యాగరాజు, ఏఐటీయూసీ నాయకులు గట్టయ్య, వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు నర్సింహన్‌లు పాల్గొన్నారు.

గురుకులాల చదువులు ఉన్నతమైనవి: ఆర్‌సీవో

పాల్వంచ రూరల్: సాంఘీక సంక్షేమాలలోని చదువులు అత్యున్నతమైనవని గురుకులాల జిల్లా కో-ఆర్డినేటర్ పుల్లయ్య అన్నారు. ఆదివారం పాల్వంచలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురుకులాల్లో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాలలో పనిచేస్తున్నారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఈసందర్భంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. వెంకటేశ్వర్‌రావు, వరప్రసాద్ జిల్లా స్వెరోస్ బాధ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కష్టాల 'కస్తూర్బా'!

అధ్వానంగా నిర్వహణ ● బాలికలకు అందని ప్లేట్‌లు, దుస్తులు

జూలూరుపాడు: జిల్లాలో 14 కస్తూర్బా పాఠశాలలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో సుమారు 2,150 మంది బాలికలు చదువుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలైనా వసతులను కల్పించకపోవడం గమనార్హం. దీంతో విద్యార్థినులు అసౌకర్యాల మధ్యే చదువు సాగిస్తున్నారు.

అందని సామగ్రి.. కస్తూర్బా పాఠశాలల్లో నమోదైన విద్యార్థినులకు ప్రతీ ఏటా విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక, ప్లేట్లు, గ్లాసులు, దుస్తులను అందించాలి. కాగా విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలవుతున్నా జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లోని బాలికలకు నేటికీ సామగ్రి అందించకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పాలతున్నారు. ప్రభుత్వం ఏకరూప దుస్తులకు సంబంధించిన వస్త్రాన్ని ఆలస్యంగా అందించడంతో పాఠశాల సిబ్బంది వాటిని కుట్టించేందుకు దర్జీలకు అప్పగించారు. దీంతో బాలికలు చిరిగిన దుస్తులే ధరిస్తున్నారు. భోజనం ప్లేట్‌లు, గ్లాసులను పంపిణీ చేయకపోవడంతో బాలికలే సొంత డబ్బులతో కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. వసతీ గృహంలో తెచ్చుకున్న వస్తువులను భద్రపరుచుకునేందుకు ప్రభుత్వం పెట్టెలను ప్రతీ ఏటా అందిస్తోంది. ఈ ఏడాది పెట్టెలను అందించకపోవడంతో బ్యాగుల్లో వస్తువులను భద్రపరుచుకోవాల్సి వస్తోందని విద్యార్థినులు చెబుతున్నారు.

కాస్మెటిక్ చార్జీలు ఎప్పుడో?.. కస్తూర్బా పాఠశాలలో నమోదైన బాలికలకు నెల నెల కాస్మెటిక్ చార్జీలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఒక్కొక్క విద్యార్థినికి నాప్‌కిన్స్‌కు రూ.50లు, సబ్బులకు రూ.50లను కలిపి రూ.100ను అందించాల్సి ఉంది. కాగా ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి ఇప్పటి వరకు విద్యారునిలకు కాస్మెటిక్ చార్జీల బిల్లులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. నాప్‌కిన్స్, సబ్బులను కొనుక్కోలేక పోతున్నారు. జిల్లాలోని 14 కస్తూర్బా పాఠశాలల పరిధిలో రూ.6.40 లక్షలు చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. కాస్మెటిక్ చార్జీలను ఎప్పుడు పంపిణీ చేస్తారోనని విద్యార్థినులు ఎదురు చూస్తున్నారు.

పేరుకుపోయిన డైట్, నాన్ డైట్ బిల్లుల బకాయిలు

విద్యార్థులకు తాగు నీరు, పండ్లు, మాంసంతో పాటు, స్టేషనరీ ఖర్చులకు సంబంధించి నెలనెలా పాఠశాలల ఎస్‌వోలకు ప్రభుత్వం డైట్, నాన్ డైట్ బిల్లులను సమర్పించాల్సి ఉంది. ఈ బిల్లుల కింద ఒక్కొక్క పాఠశాలకు నెలకు రూ.1 లక్ష వరకు చెల్లించాల్సి ఉంది. కాగా మూడు నెలలుగా ఈ బిల్లులను చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. ప్రభుత్వం డైట్, నాన్‌డైట్‌కు సంబంధించిన బిల్లులను అందించకపోవడంతో పాఠశాలల ప్రత్యేక అధికారులు అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించింది. సమస్యలపై డీఈవోను వివరణ కోరేందుకు 'ఆంధ్రజ్యోతి' ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

ఇబ్బందులు పడుతున్నాం

తాళ్లూరి ఉమామహేశ్వరి, 9వ తరగతి జూలూరుపాడు

పెట్టెలను అందించపోవడంతో సామగ్రిని భద్రపరుచుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాం. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పెట్టెలు, దుస్తులను అందిస్తారని భావించాం. మూడు నెలలు గడిచినా వాటిని అందించకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం.



కాస్మెటిక్ చార్జీలను చెల్లించాలి

దాసరి సింధు, 6వ తరగతి, జూలూరుపాడు

మూడు నెలలు నుంచి కాస్మెటిక్ చార్జీలను అందించకపోవడంతో సొంత డబ్బులతోనే సబ్బులు, కొబ్బరి నూనెను కొనుగోలు చేసుకుంటున్నాం. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి చేర్పించుకున్నారు. తీరా సామగ్రి, కాస్మెటిక్ చార్జీలను చెల్లించకపోవడంలేదు.



దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	07

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	13
వందగదుల సదనం	62	48
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	19

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద భోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ట్రిబుల్ తలాక్ పరిష్కారంతో..

ఆకలి, నిరుద్యోగం పోతుందా?

తలాక్‌పై సుప్రీంకోర్టు కేంద్రానికి సూచనలు చేసింది
పేదల అకౌంట్లోకి రూ.15 లక్షలు జమ అయ్యాయా?
ముస్లిం లా బోర్డులో సంస్కరణల కోసం చైతన్యయాత్రలు
జమా అతే ఇస్లామీహింద్ తెలంగాణ-ఒడిషా రాష్ట్రాల అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్


మాట్లాడుతున్న మహ్మద్‌ఖాన్

కొత్తగూడెం క్రైం: దేశంలో మరే ఇతర సమస్య లేనట్లు ట్రిబుల్‌తలాక్‌ను కేంద్రం చాకచక్యంగా తెరమీదకు తీసుకువచ్చిందని జమా అతే ఇస్లామీహింద్ తెలంగాణ-ఒడిషా రాష్ట్రాల అధ్యక్షుడు హమీద్ మహ్మద్‌ఖాన్ ఆరోపించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జమా అతే ఇస్లామిహింద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రిబుల్‌తలాక్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వలేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (1937 షరియత్ అప్లికేషన్ యాక్ట్ (దీన్నే ముస్లిం లా బోర్డుగా పిలుస్తారు) ప్రకారం తలాక్ సుప్రీంకోర్టు పరిధిలోకి కూడా రాదని ఆయన స్పష్టం చేశారు. అయితే ట్రిబుల్ తలాక్ విషయమై సుప్రీంకోర్టు మాత్రం కేంద్రానికి ఆరు నెలల్లో చట్టం చేయాలని మాత్రమే సూచనలు చేసిందని అన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా... ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని, పేదల అకౌంట్లలోకి రూ.15 లక్షల జమ చేస్తామన్న వాగ్దానం ఏమైందని ఆయన ప్రశ్నించారు. స్విస్‌బ్యాంకుల్లో దాగి ఉన్న నల్లధనం దేశంలోకి తిరిగి తీసుకురాలేక పోయారని, నగదు రద్దు తరుణంలో ఏర్పడిన ఆర్థిక అనిశ్చితి ఇంకా కొనసాగుతూనే ఉందని ఆరోపించారు. దేశంలో జరిగే ఘటనలకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశానికి ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డోరా లాంటి ఘటనలు కశ్మీర్, శ్రీనగర్ ఇతర ప్రాంతాల్లో వేరే మతం వాళ్లు చేసి 37 మంది ప్రాణాలు బలికి కారణమయ్యేదుంటే పరిస్థితులు మరోలా ఉండేవని ఆయన అన్నారు. వ్యక్తులను, మతాలను వేరుచేసి చూడటం సరికాదని ఆయన ఆగ్రహం చేశారు. డోరాలో గుర్మిత్‌సింగ్‌పై తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే పంజాబ్, హర్యాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లో అల్లర్లు తీవ్రస్థాయిలో జరిగాయని ఆయన పేర్కొన్నారు. పండుగ రోజునే ఇలా జరుగుతున్న ఆయా రాష్ట్రాల్లోని ఇంటలిజెన్స్, నిఘా విభాగంతో పాటు పోలీసులు, కేంద్ర బృందాలు ఏ మాత్రం అదుపుచేయలేకపోయాయని పేర్కొన్నారు.

ట్రిబుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న మూడు కోట్ల మంది ముస్లిం మహిళలతో సంతకాలు సేకరించామని, వాటి ప్రతులను సుప్రీంకోర్టుకు అందజేయనున్నట్లు తెలిపారు. గోరు పెరిగింది కదా... అని వేలిని నరుక్కోలేమని...కేవలం గోరు తీస్తే సరిపోతుందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముస్లిం లా బోర్డులో సంస్కరణలు తీసుకువస్తే సరిపోతుందని, లా బోర్డులో సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ దేశవ్యాప్తంగా జమా అతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో చైతన్యయాత్రలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జమా అతే ఇస్లామి హింద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.గాజీ సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

15న కొత్తగూడేనికి రేవంత్‌రెడ్డి

కార్మిక పోరుబాటకు హాజరు: తుళ్లూరి



ఖమ్మం మామిళ్లగూడెం: సింగరేణి కార్మిక ఎన్నికలను పురస్కరించుకుని సెప్టెంబరు 15న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కార్మిక పోరుబాటను నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రేవంత్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ, బ్రహ్మయ్య తదితరులు పోరుబాట కార్యక్రమంపై చర్చించారు. 15న కొత్తగూడెంలో సింగరేణి కార్మిక పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోరుబాట కార్యక్రమంలో ఎల్ రమణ, పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య పాల్గొంటారని బ్రహ్మయ్య తెలిపారు.

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	25	33
కొత్తగూడెం	24	33

కనీస సౌకర్యాల కల్పనే లక్ష్యం

గురుకులాల్లో నాణ్యమైన విద్య
దశలవారీగా విద్యాలయాల అప్‌గ్రేడ్
గురుకుల విద్యాలయాల రాష్ట్ర సెక్రటరీ సత్యనారాయణరెడ్డి


విద్యార్థులతో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

ఏన్కూరు: రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు, నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యమని గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా ఏన్కూరులోని బాలుర గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 35గురుకుల విద్యాలయాలు ఉన్నాయని, రెండు జూనియర్ కళాశాలలు ఉన్నాయన్నారు. వీటిలో ఆరు గురుకుల విద్యాలయాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. మిగతావి కూడా దశలవారీగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. అన్ని గురుకుల విద్యాలయాల్లో సమస్యలను తెలుసుకుంటున్నామని వాటిని పరిష్కరించి కావల్సిన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, 15గురుకుల విద్యాలయాల్లో నూరుశాతం ఫలితాలు సాధించామని తెలిపారు. ఫెయిల్ అనే మాట రాకుండా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో 194మోడల్ స్కూల్స్ ఉన్నాయని ఇక కొత్తవి మంజూరయ్యే అవకాశాలు లేవన్నారు. గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి కొరత లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏజీవో వసంతరావు, డీఈ యూసఫ్, ప్రిన్సిపాల్ జితేంద్రప్రసాద్, వైరా గురుకుల విద్యాలయ ఎస్‌ఎంసీ చైర్మన్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
11
అశ్వారావుపేట
సోమవారం 28 ఆగస్టు 2017

నేడు ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా: ఏటీఎఫ్

దమ్మపేట: ఐటీడీఏ పరిధిలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు ప్రభుత్వం రూపొందించే ఏకీకృత సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలని సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు తెలిపారు. ఆదివారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం

● హరితహారం మొక్కలను పక్కన పడేసిన అధికారులు

అశ్వారావుపేట: మండల పరిధిలోని నారంవారిగూడెంలో ఇంటింటికి పంపిణీ చేయాల్సిన హరితహారం మొక్కలు కుప్పలు తెప్పలుగా ఓ మూలనపడేశారు. దీంతో



అశ్వారావుపేట నారంవారిగూడెంలో పక్కన పడేసిన మొక్కలు

అవి పూర్తిగా ఎండిపోయాయి. ప్రభుత్వం మూడో విడత హరితహారం పథకం ద్వారా మొక్కలను పంపిణీ చేయడం, నాటడం చేస్తున్నప్పటికీ స్థానిక అధికారులు మొక్కల పంపిణీ పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నారంవారిగూడెంలోని పంచాయతీ కార్యాలయం, రేషన్‌డిపోవద్ద, కేశప్పగూడెం రోడ్డులో మొక్కలు వృథాగా పడేసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి చేపడుతున్న పథకం అధికారుల నిర్లక్ష్యం వల్ల ముందుకు సాగడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని పోలీసు శాఖ

ములకలపల్లి: హరితహారం అధికారుల అలసత్వం కారణంగా అభాసుపాలవుతోంది. ములకలపల్లి మండల వ్యాప్తంగా 4.60లక్షల



ములకలపల్లి నూతన పోలీసుస్టేషన్ ఎదుట ఉంచిన మొక్కలు

మొక్కలు నాటడం లక్ష్యం కాగా.. పోలీసుశాఖకు 80వేలు కేటాయించారు. పాత గంగారం వరకు కేవలం ఐదు వేలు మొక్కలు మాత్రమే నాటించారు. స్థానిక కొత్త పోలీసు స్టేషన్ వద్ద నిల్వ చేసిన మొక్కలు 25 రోజులు గడుస్తున్నా.. ఇంత వరకు నాటించలేదు. దీంతో మొక్కలు ఎండకు ఎండుతూ పశువులకు మేతగా మారాయి. ములకలపల్లి - పాల్వంచ ప్రధాన రహదారి వెంట ఉన్న మొక్కలను పలువురు చూసి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి తుమ్మలకు పలువురి పరామర్శ

అశ్వారావుపేట: అనారోగ్యంతో చికిత్స పొంది హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వారావుపేటకు చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘాల నేతలు ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనను కలసినవారిలో టీఆర్ఎస్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, ఎంపీటీసీ సభ్యులు కరటూరి వెంకటేశ్వరరావు, కొల్లు వెంకటరమణ, అల్లూరి వెంకటరామారావు, నిర్మల పుల్లారావు, ఆంధ్ర ప్రసాద్, కోడూరి నాగేందర్, బీసీ సంఘం అశ్వారావుపేట



పరామర్శిస్తున్న నాయకులు

డివిజన్ అధ్యక్షులు లింగిసెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, తాళం సూరి, రామకృష్ణ ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'మదర్' జయంతి

అశ్వారావుపేట టౌన్: మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఆదివారం పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యస్ ప్రకాశ్‌రావు మట్లాడుతూ మదర్ థెరిస్సాను



థెరిస్సా విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

స్ఫూర్తిగా తీసుకొని ఇతరులకు సేవ చేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో వ్యాస రచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ నాజియా, లైన్స్ క్లబ్ సభ్యులు కోటగిరి మోహన్‌రావు, జువల్లి రమణరావు, సుబ్బారావు, రమేష్, చక్రధరరావు, బాబు, నూతక్కి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

దమ్మపేట: అదనపు కట్నం కోసం వేధిస్తున్న అత్తింటి కుటుంబంపై బాధితురాలి ఫిర్యాదు మేరకు దమ్మపేట ఎస్ఐ ప్రవీణ్ ఆదివారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాలు... మండలంలోని గణేష్ పాడుకి చెందిన అనూషకు 2015వ సంవత్సరంలో క్రిష్ణా జిల్లా గంపలగూడెం మండలం, సొబ్బాల గ్రామానికి చెందిన కంభంపాటి శివనాగరాజుతో వివాహం అయింది. వివాహ సమయంలో రూ. 21 లక్షల కట్న కానుకలు ముట్టచెప్పినట్లు తెలిపారు. అనూష ఐదు నెలల గర్భవతిగా ఉన్న సమయంలోనే అదనపు కట్నం కోసం వేధించి పుట్టింటికి పంపారు. ప్రస్తుతం ఆడపిల్లకు జన్మనివ్వడంతో వేధింపులు పెరిగాయన్నారు. శివనాగరాజు, అత్తమామలు, ఆడపడుచు, ఆడపడుచు భర్తలపై కేసు నమోదు చేసినట్లు ప్రవీణ్ తెలిపారు.

అధ్వానంగా రహదారి



ఇదీ రోడ్డు దుస్థితి

ములకలపల్లి: మండలంలోని జగన్నాథపురం పంచాయతీ మారుమూల సూరంపాలెం, నల్లముడి గ్రామాల మధ్యగల నాలుగు కిలో మీటర్ల మట్టి రోడ్డు వర్షాలు కురవడంతో నడవడానికి వీలు లేకుండా అధ్వానంగా మారింది. శాశ్వత మరమ్మతులు జరిపించాలని ప్రజా ప్రతినిధులను, అధికారులను ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

అర్హులందరికీ 'డబుల్' ఇళ్లు: టీఆర్ఎస్

చండ్రుగొండ: అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తున్నారని టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భూపతి రమేష్ తెలిపారు. ఆదివారం రావికంపాడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2వ విడతగా రావికంపాడు గ్రామానికి 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఇళ్ల మంజూరుకు కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు అబ్బాస్, నాగేశ్వరరావు, మోహన్‌రావు, రంగా, శ్రీను తదితరులు ఉన్నారు.

కోతులను తరిమిన గ్రామస్థులు

ములకలపల్లి: రోజూ విసుగెత్తిస్తున్న వానరులను అడవికి తరిమేందుకు యువకులంతా కదిలారు. మండల పరిధిలోని పూసుగూడెం పంచాయతీ సుబ్బనపల్లిలో కోతులు ఇళ్లలోకి ప్రవేశించి వస్తువులన్నింటిని ధ్వంసం చేస్తున్నాయి. పెరట్లో నాటిన కూరగాయల చెట్లు, పంటలను నాశనం చేయడమే కాకుండా పలువురిపైకి కరిచేందుకు వస్తున్నాయి. దీంతో ఓపిక నశించిన గ్రామ యువకులు ఆదివారం గ్రామంలోని వానరులన్నింటినీ అడవికి తరిమే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటికొకరు చొప్పున సామూహికంగా వాటిని అడవికి తరిమారు. కార్యక్రమంలో గ్రామంలోని మాజీ ఫారెస్ట్ ఉద్యోగి నబీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గణనాథుడికి పూజలు

● మూడోరోజున పలుచోట్ల ఆనందోత్సాహాలతో విగ్రహాల నిమజ్జనం ● భారీగా అన్నదాన కార్యక్రమాలు

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్: గణపతి నవరాత్రి మహోత్సవాలతో పల్లెల్లో పండుగ సందడి నెలకొంది. గ్రామా గ్రామాన మండపాలలో కొలువు దీరిన గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజలు చేశారు. పలుచోట్ల మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, భజనలు జరగగా పలు చోట్ల మూడురోజుల పాటు పూజలందుకున్న గణనాథుడిని మేళతాళాల మధ్య గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. నారాయణపురంలో గణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎంపీడీవో దివి శ్రీలలిత, సర్పంచ్ తోడెం నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన పడాల వెంకటేశ్వరావు దంపతులు అన్నదానం నిమిత్తం రూ.10వేలను అందజేశారు.



నారాయణపురంలో ఊరేగింపు



రంగులు పూసుకుంటున్న మహిళలు

ఘనంగా విగ్రహాల నిమజ్జనం

అశ్వారావుపేట, పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం సాయంత్రం నిమజ్జనం చేశారు. అశ్వారావుపేటలో కెమిలాయిడ్స్, కన్యకాపరమేశ్వరి ఆలయం, కాలింగుల వీధిలో ఏర్పాటు చేసిన విగ్రహాలను అత్యంత ఆనందోత్సాహాల మధ్య వెంకమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. మేళతాళాల మధ్య యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

'పేట'లో అరుణ మహా సౌర హోమం

అశ్వారావుపేట టౌన్: పట్టణంలోని బస్టాండ్ సెంటర్ శ్రీలక్ష్మిగణపతి ఆలయంలో జరుగుతున్న 29వ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం 60మంది గణపతి మాలదారులతో వేద పండితులు గణపతి అరుణ మహా సౌర హోమం, నవగ్రహ చండీహోమాలు, ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న ఎంపీడీవో



'పేట', తిరుమలకుంటలో చిన్నారులు ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం

నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు చల్లపల్లి ప్రసాద్‌శర్మ, కమిటీ బాధ్యులు తోట సత్యనారాయణ, సానబోయిన సత్యనారాయణ, వెంకటరావు, ఆంజనేయులు, సత్యనారాయణ, కరిశెట్టి నాగబాబు, దండాబత్తుల నరేష్, రాంబాబు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని విజయపురి కాలనీలోని గణేష్ మండపం వద్ద ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మూడు రోజులు పూజలు చేసిన గణపయ్య విగ్రహాన్ని సోమవారం నిమజ్జనం చేయనున్నారు. కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీరాముల రాఘవాచారి, బ్రహ్మాచారి, వరప్రసాద్, సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

చండ్రుగొండ: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులు ఆదివారం భక్తుల నుంచి పూజలందుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు దేవాలయ ప్రాంగణాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

చిన్నారులకు పలువురి ప్రశంసలు

అశ్వారావుపేట: మండల పరిధిలోని తిరుమలకుంటలో గిరిజన చిన్నారులు మట్టి గణపతిని విగ్రహాన్ని తయారుచేసి ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు. కాలుష్య నివారణకు కృషి చేస్తున్న చిన్నారులను పలువురు అభినందిస్తున్నారు. వారిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నారు.

తాలిపేరు పరవళ్లు..

ప్రాజెక్టు నాలుగు గేట్ల ఎత్తివేత ● వరద పోటెత్తే అవకాశం

చర్ల: జిల్లాలోని చర్ల మండలం, ఛత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలకు చర్ల మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టులోకి వరదనీరు వస్తోంది. దీంతో ఆదివారం ఉదయం అధికారులు నాలుగు గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి 5224 క్యూసెక్కు ల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటిమట్టం 73.05 మీటర్లుగా ఉంది. ఇన్‌ఫ్లో 6200 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 225 క్యూసెక్కులుగా ఉంది. ఆదివారం అర్ధరాత్రి, సోమవారం ఉదయం ప్రాజెక్టు లోకి వరదనీరు పొటెత్తే అవకాశం కనిపిస్తోందని ప్రాజెక్టు సిబ్బంది తెలిపారు. కాగా ప్రాజెక్టును చూడటానికి సందర్శకులు పోటెత్తుతున్నారు.



నిండుకుండలా వైరా ప్రాజెక్టు

17 అడుగులకు చేరిన నీటిమట్టం ● అప్రమత్తమైన అధికారులు



వైరా: మధ్యతరహాకు చెందిన వైరా రిజర్వాయర్ నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 17అడుగులకు చేరుకుంది. ఖమ్మం జిల్లాలోని ఈ ప్రాజెక్టులో నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. పూర్తిస్థాయి నీటిమట్టానికి 1.6అడుగుల దూరంలో ఉంది. మరో రెండురోజులపాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు కురిసినట్లయితే రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండే అవకాశముంది. కుండ పోత వర్షాలున్నందన ఏ క్షణమైనా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే అవకాశమున్నందున అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

గ్రానైట్‌పై జీఎస్టీని తగ్గించాలి

ఖమ్మంలో గ్రానైట్ పరిశ్రమల యజమానుల ర్యాలీ ● దీక్షకు పలువురి సంఘీభావం

ఖమ్మం కలెక్టరేట్/ టౌన్/ అర్బన్: కేంద్రప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమపై విధించిన 28శాతం జీఎస్టీని తక్షణమే తగ్గించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఖమ్మంలో గ్రానైట్ యజమానులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు టీడీపీ



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న రేణుకాచౌదరి

జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య సంఘీబావం తెలిపారు. కలెక్టరేట్ ఎదుట ధర్నాచౌక్ లో శిబిరానికి వెళ్లి ఆయన కనకమేడల సత్యనారాయణ, తదితరులను పరామర్శించారు. నిరవధిక దీక్షల శిబిరాన్ని రాజ్యసభ సభ్యురాలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ రేణుకాచౌదరి సందర్శించి, అసోసియేన్ నేతలకు సంఘీభావం తెలిపారు. టీయూడబ్ల్యూజే నాయకులు ఆకుతోట ఆదినారాయణ, ఇస్మాయిల్ దీక్ష శిబిరాన్ని సందర్శించి గ్రానైట్ యాజమానులు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో మానుకొండ రవికిరణ్, శ్రీనివాసరావు, చిర్రా రవి, అమరవరపు కోటేశ్వరరావు, పురుషక్షత్తం, జక్కుల వెంకట రమణ, నాగరాజు, పాషా, సాయి, శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులన్నారు. గ్రానైట్ యజమానుల దీక్షకు ప్రముఖ గ్రానైట్ వ్యాపారి గాయత్రి రవి సంఘీభావం తెలిపారు. గ్రానైట్ పరిశ్రమలపై జీఎస్టీని 28శాతంనుంచి ఐదు శాతానికి తగ్గించాలని డిమాండ్‌తో గ్రానైట్ అసోసియేషన్ నేతలు చేపట్టిన నివరధిక దీక్షలకు మద్దతు గ్రానైట్



సంఘీభావం తెలుపుతున్న
సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు



ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీసీఎం నాయకులు

వర్కర్లు, యజమానులు ఆదివారం భారీ ర్యాలీనిర్వహించారు. ఖమ్మంలోని పారిశ్రామిక ప్రాంతంనుంచి (ఐడీఏ) ధర్నా చౌక్‌వరకు ప్రదర్శన నిర్వహించారు. గ్రానైట్ పరిశ్రమపై విధించిన 28 శాతం జీఎస్టీని తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దీక్షా శిబిరం వద్ద సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడారు. రూ.వేల కోట్ల అప్పులు ఎగవేసే బడా పారిశ్రామివేత్తలకు రూ. ఏడు లక్షల కోట్ల రాయితీ ప్రకటించిన ప్రభుత్వం ఉపాధి కల్పించే పరిశ్ర మలపై మోయలేని భారం మోపటం శోచనీ యం అన్నారు. ఆందోళనలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రానైట్ ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు తదితర భారంతో కునారిల్లుతున్న గ్రానైట్ పరిశ్రమపై జీఎస్టీ భారం మోపటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఆందోళనలో సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటి నేతలు అఫ్రోజ్ సమీనా పాల్గొన్నారు.

రఘువంశ శ్రేష్ఠుడు
శ్రీ సీతారామచంద్రస్వామి

మూలవరులకు ప్రత్యేక అభిషేకం



రామాలయంలో వికలాంగుల సంస్థ చైర్మన్



స్వావి వారి సన్నిధిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి మూలవరులకు ఆదివారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమయంలో స్వామి వారి పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిత్య కల్యాణ మండపంలో స్వామి వారికి నిత్య కల్యాణం సంప్రదాయబద్దంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్ర బంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

స్వామి వారి సేవలో ఎంపీ, ఎమ్మెల్యేలు

రాజ్యసభ ఎంపీ ఎస్ఆర్ బాల సుబ్రహ్మణ్యంతో పాటు కుటుంబ సభ్యులు రంగ సాయి రామకృష్ణతో కలిసి శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆంజనేయస్వామి ఆలయం, లక్ష్మీతాయారు ఆలయం,లో పూజలు నిర్వహించారు. వరంగల్ జిల్లా వర్దనపేట ఎమ్మెల్యే ఎ. రమేష్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర వికలాంగుల కమిటీ చైర్మన్ కె.వాసుదేవ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తరామదాసు కీర్తనల సీడీ ఆవిష్కరణ

అక్కినేని పెద్ది పురుషోత్తం రావు గానం చేసిన శ్రీ రామదాసు కీర్తనల సీడీని రామాలయంలో దేవస్థానం ఈవో ప్రభాకర శ్రీనివాస్ ఆవిష్కరించారు. సుశీలా దివాకర్ క్రియేషన్స్‌పై రూపొందించిన భక్తిగీతాలు భక్తులను ఆకట్టుకుంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కరుణాకర్ పాల్గొన్నారు.



కీర్తనల సీడీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్వచ్ఛ పర్యావరణమే భవిష్యత్ తరాలకు ఆస్తి

- అన్ని సమస్యలపై కేంద్రానికి నివేదిక ఇస్తాం
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి
- ఖమ్మంజిల్లాలో పర్యటించిన ఎంపీల బృందం
- వెలుగుమట్ల పార్కును పరిశీలించిన కమిటీ
- వనజీవి రామయ్య దంపతులకు అభినందన
- గ్రానైట్ అసోసియేషన్ దీక్షకు సంఘీబావం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం)

స్వచ్ఛమైన పర్యావరణమే భవిష్యత్ తరాలకు మనం అందించే ఆస్తి అని రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర పార్లమెంటరీ అడవులు, కాలుష్యం సైన్సు అండ్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి పేర్కొన్నారు. గాలినీరు కలుషితమైతే మానవ మనుగడ సాధ్యంకాదన్నారు. అడవులు, పర్యావరణం, సైన్సు అండ్‌టెక్నాలజీపై రెండుజిల్లాల్లో క్షేత్ర స్థాయిలో అధ్యయనంచేసి ఆయా అంశాలతో పాటు సమస్యలపై కేంద్రానికి నివేదిక అంది స్తామని రేణుకాచౌదరి పేర్కొన్నారు. గోదావరి నదిని కాపాడుకునేందుకు ప్రత్యేక పరిరక్షణబోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రానికి నివేదిస్తామని ఆమె వివరించారు. ఆదివారం చైర్‌పర్సన్ రేణుకాచౌదరితో పాటు 15మంది పార్లమెంట్ సభ్యులు స్టాండింగ్ కమిటీబృందం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించింది. ఈ బృందంలో ఎంపీలు సుక్కాంసింగ్ యాదవ్, రామ కృష్ణ, నాగేంద్రసింగ్, విక్రం ఉస్సెండి, నానాపాటిల్, శివాజీ పాటిల్, సీపీ నారాయణన్, ప్రసన్న ఆచార్య, మహ్మద్‌బషీర్, ఎస్ఆర్ బాలసుబ్రహ్మణ్యం, వందనచౌహాన్, దడ్డన్‌మిశ్ర, పంకజ్‌చౌదరి ఉన్నారు. బృందానికి కూసుమంచి మండలం నాయకన్‌గూడెం వద్ద గిరిజన సాంప్రదాయ నృత్యంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట జీఎస్టీని తగ్గించాలని గ్రానైట్ అసోసియేషన్ నాయకులు చేస్తున్న ఆమరణ దీక్షా శిబిరాన్ని రేణుకాచౌదరి సందర్శించి సంఘీబావం తెలిపారు. తరువాత ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్లలో వన ఉద్యాన యోజన పథకం కింద రూ.5కోట్లతో నిర్మిస్తున్న అర్బన్ పార్కు పనులను కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ సభ్యులు మొక్కలు నాటారు. డీఎఫ్‌వో సునీల్ ఎస్.హీరామత్, ఎఫ్‌డీవో ప్రకాష్ రావు, సతీష్‌కుమార్, రేంజర్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, కలెక్టర్ లోకేష్‌కుమార్ తోపాటు జిల్లా అటవీ సంరక్షణా ధికారి నర్సయ్య పార్కు ఏర్పాట్లు గురించి వివరించారు. అనంతరం రేణుకాచౌదరి విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అడవులు, పర్యావరణం గోదావరిలో జలకాలుష్యం, పలుపరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యంపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. దీనిపై స్టాండింగ్ కమిటీ పరిశీలన నిర్వహించి కేంద్రానికి నివేదిక ఇస్తుందన్నారు. జిల్లాలో ఐటీసీ బీపీఎల్, హెవీవాటర్‌ప్లాంట్ తదితర పరిశ్ర మల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో గోదావరి కలుషితమవుతుందన్నారు. స్వచ్ఛమైన పర్యావరణమే భవిష్యత్ తరాలకు మనమిచ్చే ఆస్తులు అన్నారు. ఇప్పటికే దేశంలో పలురాష్ట్రాల్లో తమ కమిటీ పర్యటించి కేంద్రానికి 300కు పైగా నివేదికలు అందించిందని వివరించారు. రైతులకు సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంత వరకు ఉపయోగ పడుతుందో కూడా తమ స్టాండింగ్ కమిటీ అధ్యయనం చేస్తోందని తెలిపారు.


ఖమ్మంలో విలేకరులతో మాట్లాడుతున్న రేణుకాచౌదరి

'వనజీవి' రామయ్యను అభినందించిన స్టాండింగ్ కమిటీ

రామకోటిని ఆదర్శంగా తీసుకుని వనకోటి కింద కోటి మొక్కలు నాటిన వనజీవి, పద్మశ్రీ అవార్డు గ్రహీత రామయ్య దంపతులను స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, ఎంపీలు రామయ్య దంపతులను అభి నందించారు. మహానుబావులు మరణించిన తర్వాత వారిని విగ్రహాలలో చూసుకుంటామని, వనజీవి రామయ్య మాత్రం ఆయన నాటిన ప్రతి మొక్కలోను కనిపిస్తారని చైర్‌పర్సన్ రేణుకాచౌదరి తెలిపారు. రామయ్య దంపతులు పర్యావరణ పరిరక్షణకు, అడువులు అభివృద్ధికి చేస్తున్న కృషి అందరికి ఆదర్శం కావాలన్నారు. అనంతరం పార్లమెంట్ సభ్యుల బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. జిల్లా అటవీశాఖ అధికారులు, కేంద్ర నగర వన ఉద్యానయోజన పథకం కింద చేపడుతున్న వెలుగుమట్ల అర్బన్ ఫారెస్టుపార్కు పనుల గురించి తెలి పారు. ఈ సందర్భగా పార్కులోని మొక్కలు ఇతర అంశాలపై కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు.


వనజీవి రామయ్య దంపతులతో కలిసి ఖమ్మం వెలుగుమట్ల పార్కులో మొక్క నాటుతున్న రేణుక

స్టాండింగ్ కమిటీచైర్‌పర్సన్‌గా క్షేత్రస్థాయికి కమిటీని తీసుకెళ్లి ఎంతో కృషి చేస్తున్నారని పలువురు ఎంపీలు ఆమెను అభినందించారు.

ఎంపీల బృందానికి నాయకన్‌గూడెం వద్ద ఘనస్వాగతం

కూసుమంచి: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అడవుల పరిస్థితి, పెరుగుతున్న కాలుష్యంపై అధ్యయనం చేసేందుకు గాను.. ఆదివారం జిల్లాకు చేరుకున్న స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి నేతృత్వంలోని పార్లమెంటరీ ఎంపీల బృందానికి ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం వద్ద ఘనస్వాగతం లభించింది. రేణుక చౌదరితో పాటు ఎంపీలు శుక్రాంసింగ్ యాదవ్, రంగసాయి రామకృష్ణ, నాగేంద్రసింగ్, విక్రం హసండీ, నానా పటోల్, శివాజీ బాతిల్, సీపీ నారాయణ, ప్రసన్నాచార్య, మహ్మద్ బషీర్, పంకజ్ చౌదరి, వందనాచౌహాన్, డాటన్‌మిత్ర, బాలసుబ్రమన్యన్ తదితరులు ఉన్నారు. రెండు రోజుల పాటు వీరు ఇరుజిల్లాల్లో పర్యటించనున్నారు. వారికి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకగా.. మహిళా కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఎంపీ రేణుక కూడా వారితో కలిసి కొద్దిసేపు డాన్స్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రేణుకాచౌదరి విలేకరులతో మాట్లాడారు. ఇరుజిల్లాల్లో పార్లమెంటరీ కమిటీ పర్యటించి... పలు అంశాలపై అధ్యయనం చేసి నివేదికను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.


స్వాగతం పలుకుతున్న దృశ్యం

నీటి కాలుష్య నియంత్రణపై దృష్టి

- పరిశ్రమల వ్యర్థాలతో నదీజలాలు కలుషితం
- కాలుష్య నియంత్రణకు ప్రభుత్వానికి నివేదిక
- సాగుకు సాంకేతికతను అనుసంధానించాలి
- 'మద్దతు' అడిగితే జైల్లో పెడతారా
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి
- బృందం సభ్యులతో జిల్లాలో పర్యటన
- నేడూ పలు ప్రాంతాల సందర్శన

(కొత్తగూడెం-ఆంధ్రజ్యోతి): పీల్చే గాలి తర్వాత అత్యంతముఖ్యమైన నీరు పరిశ్రమల వ్యర్థాల వల్ల కలుషితమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నాయని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి మండిపడ్డారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం పలువురు రాజ్యసభసభ్యులతో జిల్లాకు వచ్చారు. ఈసందర్భంగా సుజాతనగర్ మండలం రవి హైబ్రిడ్స్ వ్యవసాయక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

పవిత్ర భద్రా చలం క్షేత్రంలోని గోదావరి జలాలు సమీపంలోని ఒక పరిశ్రమ ద్వారా కలుషితమవుతున్నాయని, పాల్వంచలోని కేటీపీఎస్ కర్మాగారం నుంచి వచ్చే బూడిద కిన్నెర జలాలను కలుషితం చేస్తున్నాయని అనేక దఫాలుగా తనకు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అన్నం పెట్టే రైతన్న చేతులకు బేడీలు, జైళ్లపాలు, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. రైతులపై కేసులా? బేడీలు వేసి జైళ్ల పాలు చేస్తారా? అన్నదాతలకు ఇచ్చే గౌరవం ఇదేనా? అంటూ టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కర్మాగారాల వ్యర్థాలతో జలాలు కలుషితం

కర్మాగారాల వ్యర్థాల వల్ల నదీజలాలు కలుషితమవుతున్నాయని, పత్రికల్లో వస్తున్న కథనాలు ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదుల మేరకు ఆ దిశగా నివేదికలు సిద్ధంచేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేసేందుకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందం పరిశీలన నిమిత్తం జిల్లాకు వచ్చిందని రేణుక తెలిపారు. భద్రా చలం గోదావరి, కిన్నెరసాని జలాలు కలుషితమవుతున్నాయని, సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల చుట్టూపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. బాధిత గ్రామాల్లో కాలుష్య నియంత్రణ కోసం ప్రత్యేక నివేదికను తయారు చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి ప్రభావిత గ్రామాల్లో భూనిర్వాసితులకు ఉపాధి మార్గాలు చూపాలని కొందరు యువకులు ఇచ్చిన ఫిర్యాదులు కేంద్ర ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ తామన్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పార్ల మెంటరీ స్టాండింగ్ కమిటీ బృందం కొత్త గూడెం ఏరియాలోని జీకేఓసీ ప్రాజెక్టును వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. అక్కడున్న ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఓసీ వద్ద రేణుకా చౌదరి నేతృత్వంలో పార్ల మెంటరీ కమిటీ మొక్కలు నాటారు. ఏడో షాఫ్ట్ అండర్ గ్రౌండ్ పరిశీలించి కార్మికులకు సింగరేణి సంస్థ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. అనంతరం పాల్వంచలోని కేటీపీఎస్‌ను సందర్శించేందుకు బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో జూలూరుపాడు నుంచి కొత్త గూడెం ప్రాంతాల వరకు ఘన స్వాగతం పలికారు. వంద లాది మంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీని నిర్వ హించారు. గిరిజన కొమ్ము నృత్యాలతో స్వాగతం పలికారు.

గార్లొడ్డు ఆలయంలో రేణుక పూజలు

ఏన్కూరు: ఇరుజిల్లాలో పర్యటనకు వచ్చిన సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్విరాన్‌మెంట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి ఆదివారం మణుగూరు వెళ్తూ మార్గమధ్యంలోని ఖమ్మం జిల్లా గార్లొడ్డు శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీలకు ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భద్రాచలం పేపర్‌బోర్డు ద్వారా కెమికల్స్ గోదావరి నీళ్లలోకి విడుదల చేస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంతో సందర్శించేందుకు వెళ్తున్నామని తెలిపారు. అలా జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ సూర్యప్రకాశ రావు, స్థానిక నాయకులు స్వర్ణ నరేంద్రకుమార్, ఉప్పెర్ల ఆనందప్రసాద్, సర్పంచ్ భూక్యా నర్సీ, నాగేశ్వర రావు, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న రేణుకాచౌదరి


సుజాతనగర్‌లో ట్రాక్టర్ నడుపుతున్న రేణుక, పక్కన కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ


సుజాతనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రేణుక


మణుగూరులో ఓ మండపం వద్ద ఏర్పాటు చేసిన 'శంఖు' గణపతి


పాల్వంచలోని కేటీపీఎస్ మండపంలో పూజల్లో పాల్గొన్న విద్యార్థులు


ఖమ్మం ద్వారకానగర్ రిషిత టవర్స్‌లో పూజలు...


వైరాలో 61 నైవేద్యాలతో బుజ్జి గణపయ్యకు నివేదన


ఏన్కూరులో...

విఘ్నరాజా నమో నమః

నవరాత్రోత్సవాల్లో భాగంగా మూడోరోజు గణనాథుడు విశేష పూజలందుకున్నాడు. జిల్లాలో పలుచోట్ల స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. మూడో రోజు కావడంతో భద్రాచలం గోదావరిలో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి.


అశ్వారావుపేట మండలం అనంతారంలో పూజలందుకుంటున్న గణనాథుడు


ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం కేంద్రం పెద్దమ్మతల్లి ఆలయంలో కూరగాయలతో అలంకరించిన గణేశుడు


చంద్రుగొండలో పూజలు చేస్తున్న భక్తులు


ఖమ్మంలో...


ఖమ్మంలో ఓ గృహిణి తయారు చేసిన పిండి గణపతి ప్రతిమ


భద్రాచలం గోదావరిలో నిమజ్జనానికి గణనాథుడిని తీసుకొస్తున్న చిన్నారులు


భద్రాచలం గోదావరిలో గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం


అశ్వారావుపేటలో వినాయకుడిని నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం



ఎంపీటీసీ సభ్యురాలికి మదర్‌థెరిస్సా అవార్డు

లక్ష్మీదేవిపల్లి: సామాజిక సేవా కార్యక్రమాలు, హరితహారం, స్వచ్ఛభారత్‌లో చురుకైన పాత్ర పోషిస్తున్న లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు కొల్లు పద్మ మదర్‌థెరిస్సా అవార్డు అందుకున్నారు. హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పద్మను పలువురు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న పద్మ



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేత రత్నాకర్‌రావు

సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్‌కు బుద్ధిచెప్పాలి

● ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: సింగరేణిలో నాలుగేళ్లు గుర్తింపు సంఘంగా ఉండి కార్మికహక్కులను యాజమాన్యానికి తాకట్టుపెట్టిన సర్కారు సంఘం టీబీజీకేఎస్‌కు వచ్చే గుర్తింపుసంఘం ఎన్నికల్లో కార్మికులు గుణపాఠం చెప్పాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు అన్నారు. ఆదివారం ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. కోల్‌బెల్టు ప్రాంతాలకు పూర్వవైభవం తెస్తారనే నమ్మకంతో టీబీజీకేఎస్‌కు కార్మికులు అధికారం కట్టపెడితే వారి నమ్మకాన్ని వమ్ము చేసిందన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ధనవంతులు, కార్పొరేటర్లకు కొమ్ముకాసేలా పరిపాలన సాగిస్తున్నాయన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ పోటు ప్రసాద్ మాట్లాడుతూ హక్కులను కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్‌కె. సాబీర్‌పాషా, నరాటి ప్రసాద్, గుత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గణపయ్యకు విశేష పూజలు

● మండపాల్లో సందడి
● మహిళల ప్రత్యేక పూజలు

కొత్తగూడెం సాంస్కృతికం: నవరాత్రుల సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మండపాల్లో లంబోదరుడు విశేష పూజలందుకుంటున్నాడు. దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర దేవస్థానంలో గణనాథులు రోజుకో అవతారంలో పూజలు అందుకుంటున్నారు. మూడోరోజు నాట్య గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు రాధాకృష్ణ శర్మ భక్తులకు విశేష అలంకరణ గురించి వివరించారు.

పాల్వంచ టౌన్: పాల్వంచ పట్టణంలో ఏర్పాటు చేసిన గణనాధుని మండపాల్లో భక్తులు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. పాత పాల్వంచ, నవభారత్ సెంటరు, దమ్మపేట సెంటరు, అంబేద్కర్ సెంటరు, రాంనగర్, కేఎస్‌పీ రోడ్డు, నటరాజ్ సెంటరు, బొల్లోరుగూడెం, గట్టాయిగూడెం, రాహుల్‌గాంధీనగర్, కాంట్రాక్టర్స్‌కాలనీ తదితర ప్రాంతాల్లో మండపాల్లో పూజలు ఘనంగా నిర్వహించారు.

కేటీపీఎస్ గణేష్‌మండపంలో సరస్వతీ పూజ

కేటీపీఎస్(పాల్వంచ): కేటీపీఎస్ ఏకాలనీలోగల గణేష్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న చవితి వేడుకల్లో భాగంగా ఆదివారం సరస్వతీ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు వినాయకుడి పాదాలవద్ద పుస్తకాలు ఉంచి ప్రత్యేక పూజలు చేసారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంగీలాల్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు చెరుకు అశోక్, బాణోత్ వీరన్న, ఎస్ మంగూలాల్, భాగం శేషయ్య, బీ ద్వారక, ఎం బుజ్జి, తోటా కోటేశ్వరావు, పి వెంకటేశ్వర్లు, పుట్టా నాగేశ్వరావు, రాంబాబుతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.



కేఎస్‌పీ రోడ్డులో ఏర్పాటు చేసిన మండపంలో గణనాధునికి పూజలు

పెద్దమ్మతల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు



పాల్వంచ రూరల్: పెద్దమ్మతల్లి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. అమ్మవారి దర్శనానికి జిల్లా నలుమూలల నుంచే కాక పక్క జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. మొక్కులు తీర్చుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కోడి వెంకటేశ్వర్లు దేవస్థానం తరపున తగు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ దివ్యాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, ప్రత్యేక పూజలు జరిపారు. దేవస్థానం కమిటీ వాసుదేవరెడ్డిని సన్మానించారు.



కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు



రేణుకాచౌదరికి స్వాగతం పలికి తోడ్కొని వస్తున్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ



సంప్రదాయ గిరిజన నృత్యాలతో స్టాండింగ్ కమిటీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం



ఎంపీ రేణుకాచౌదరికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

టీఆర్‌ఎస్ నేత శ్రీధర్‌కు పితృవియోగం

● ఎంపీ పరామర్శ

కొత్తగూడెం టౌన్: జిల్లా టీఆర్‌ఎస్ నాయకుడు భీమా శ్రీధర్ తండ్రి ప్రసాదరావు (80) ఆదివారం తెల్లవారు జామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సాయంత్రం శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రసాదరావు మృత దేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట కొదమ సింహం పాండురంగాచార్యులున్నారు.

● ప్రసాదరావు మృతి పట్ల మాజీ మంత్రి వనమా సంతాపం ప్రకటించారు. ప్రసాదరావు భౌతికాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రజాక్, వెంకట్, అన్వర్‌పాషా తదితరులున్నారు.

పార్లమెంటరీ బృందానికి ఘన స్వాగతం

● భారీగా చేరుకున్న కార్యకర్తలు
● కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం
● ఫలించిన ఎడవల్లి కృషి

సుజాతనగర్: ఎంపీ రేణుకాచౌదరి నేతృ త్వంలో విచ్చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎడవల్లి కృష్ణ నేతృత్వంలో నాయకులగూడెం వద్ద అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి సాంప్రదాయ గిరిజన నృత్యాలతో ఎదురేగి స్వాగతం పలికారు.అక్కడి నుంచి రేణుకాచౌదరి ట్రాక్టర్ నడుపుకుంటూ కార్యకర్తల ఈలలు, కేకలు, ఉత్సాహాల మధ్య ర్యాలీగా రవి హైబ్రిడ్ సీడ్స్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. అక్కడి వ్యవసాయ క్షేత్రంలో ఆధునిక వ్యవసాయ పద్దతులను స్టాండింగ్ కమిటీ ఎంపీల బృందానికి వివరించారు. స్వాగతం పలికిన వారిలో నవతన్, తాళ్లూరి శ్రీనివాసరావు, గుర్జాల సీతయ్య, కొండపల్లి జనార్ధన్, పెద్దమళ్ల నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు రవిని ఆదర్శంగా తీసుకోవాలి: ఎంపీ

వ్యవసాయరంగంలో హైబ్రీడ్ సీడ్స్ రవి ఆదర్శంగా నిలుస్తున్నాడని, అడవిలో పండే పంటను సాగులోకి తెచ్చి వ్యాపారాత్మకంగా సీడ్స్ తయారు చేసి అధిక దిగుబడులు సాధించడం అభినందనీయమన్నారు. రవి వినియోగిస్తున్న వ్యవసాయ పద్దతులను తమ బృందంలోని సభ్యులు వారి ప్రాంతాల్లో రైతులకు వివరిస్తారన్నారు. అంతకుముందు పార్లమెంట్ బృందానికి హైబ్రీడ్స్ యజమాని రవి ఘనస్వాగతం పలికారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ గారపాటి రేణుకా చౌదరితోపాటు సభ్యులు సీహెచ్. సుఖ్‌రాం సింగ్ యాదవ్, రంగా సాయి రామకృష్ణ, నాగేంద్ర సింగ్, విక్రమ్ ఉసెంది, నానా పటేల్, శివాజీ ఎ. పాటిల్, సీపీ నారాయణన్, ప్రసన్న ఆచార్య, ఇటీ. ముహమ్మద్ బషీర్, ఎస్ఆర్. బాలసుబ్రమణ్యన్, వందనా చౌహాన్, దద్దన్ మిశ్రా, పంకజ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో వినతి..

కొత్తగూడెం: ఓపెన్‌కాస్టు బ్లాస్టింగ్ వల్లఇల్లెందు పట్టణంలోని 15, 16, 17, 18, 19, 20 వార్డులు పూర్తిగా విధ్వంసమై ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంటరీ స్టాండింగ్‌కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, కమిటీ చైర్మన్ సభ్యులకు వివరించారు. మణుగూరులో గాంధీనగర్, శేషగిరినగర్, భగత్‌సింగ్ నగర్ ప్రజలు కూడ ఓపెన్‌కాస్టు బ్లాస్టింగ్‌తో ఇళ్లు బీటలు బారుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్య నిర్లక్ష్య వైఖరిని కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు భూక్యా సీతారాంనాయక్, యర్రరాజు బెహరా, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండి ప్రభాకర్, పృధ్వీ, రమేష్, లాల్‌సింగ్, వీరునాయక్ తదితరులు ఉన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

కొత్తగూడెం సాంస్కృతికం: కస్తూర్బాగాంధీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు రాజు, రాందాస్ కోరారు. కొత్తగూడెంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 10వ పీఆర్‌సీ ఆధారంగా కేజీబీవీలో పని చేసిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, అన్ని ఆకస్మిక సెలవులను వర్తింపజేయాలని, ప్రసూతి సెలవులను మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, వేసవి సెలవుల్లో వేతనాన్ని చెల్లించాలని ఈ ధర్నాను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

జూలూరుపాడు: విశ్వబ్రాహ్మణులు అన్నిరంగాల్లో రాణించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు తిప్పర్తి శివ కోరారు. జూలూరుపాడులో ఆదివారం జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం రుణాల రూపంలో చేయూతను అందించేందుకు రూ. 200కోట్లను కేటాయించిందన్నారు. ప్రభుత్వరుణాలు పొంది ఆర్థిక స్వాలంభన దిశగా అడుగులు వేయాలని అన్నారు. అదేవిధంగా సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క సభ్యుడు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు పిచ్చాచారి, పూసాల శ్రీనివాసచారి, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టవా..?

- డంపింగ్‌యార్డు తొలగించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా
- భారీగా స్తంభించిన ట్రాఫిక్
- వాహనదారుల ఇబ్బందులు
- హామీతో విరమణ

పాల్వంచ టౌన్: పాల్వంచ-శ్రీనివాసకాలనీ దమ్మపేట రహదారి పక్కనే ఉన్న డంపింగ్‌యార్డుతో ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లైనా లేదని టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. డంపింగ్‌యార్డును తొలగించాలని ఆదివారం రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు కనగాల అనంతరాములు, సీపీఐ పట్టణ కార్యదర్శి కొమ్మవరపు ఆదాం, కాంగ్రెస్ నాయకుడు కాల్వ ప్రకాష్ మాట్లాడారు. ఈ డంపింగ్‌యార్డుకు సమీపంలోనే స్మశానవాటిక ఉందన్నారు. ఖాళీగా ఉన్న ప్రైవేట్ స్థలాల్లో కూడా చెత్త డంపింగ్ చేస్తున్నారని, ఆ చెత్తమొత్తం రహదారిపైకి వచ్చి దుర్వాసన వస్తోందని, రోడ్డుపై ప్రయాణించాలంటేనే ముక్కు మూసుకుని పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. యార్డు మధ్య నుంచి తెలంగాణ నగర్, జయమ్మకాలనీ, వికలాంగుల, వనమా, ఇందిరాకాలనీల వరకు ఉన్న ప్రధాన రహదారిని కూడా చెత్తతో నింపేశారన్నారు. ఇదే అదునుగా పశుమాంస విక్రయదారులు, పశు వ్యర్థాలను, చికెన్ వ్యర్థాలను తీసుకొచ్చి ఇక్కడే వేయడంతో భరించలేని దుర్వాసన వస్తోందన్నారు. అధికారులు ఇకనైనా స్పందించాలని, డంపింగ్‌యార్డును తక్షణం తరలించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాతో ట్రాఫిక్ స్తంభించడంతో పట్టణ ఎస్ఐ కరుణాకర్ ఫోన్‌లో మాట్లాడి నాయకులకు హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జరబన సాంబశివరావు, నంబూరి వెంకటేశ్వరరావు, లగడపాటి రామారావు, పచ్చిపాల కృష్ణ, జె. సీతారాంబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, చిట్టిబాబు, కడియాల సాంబశివరావు, కందుకూరి రాము, చెన్నూరి రాము తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు


ఆందోళనతో భారీగా నిలిచిపోయిన వాహనాలు

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: ఆనందోబ్రహ్మ
- మహేశ్వరి: అర్జున్‌రెడ్డి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
సోమవారం డ్యూటీ డాక్టర్
రామ్‌కుమార్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 26న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 2న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	35
పచ్చిమిర్చి	30	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	35
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	30	చామగడ్డ	50
కాకరకాయ	30	అలుగడ్డ	20
బోడకాకర	120	క్యారెట్	70
బీరకాయ	25	తెల్లవంకాయ	40
దొండకాయ	20	తోటకూర	3
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	15	చుక్కకూర	3
సొరకాయ	15	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

రేపు జిల్లా క్రికెట్ ఎంపికలు

పాల్వంచ టౌన్: తెలంగాణ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ -14, 19 విభాగాల్లో 29న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ఎంపికలు జరుగుతాయని క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎంబీకే. చౌదరి, కార్యదర్శి సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాల మైదా నంలో జరుగు తాయని, ఎంపికలకు వచ్చే వారు ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, సం బంధిత ధ్రువపత్రాలు తెచ్చు కోవాలని, ఉదయం 10.30 గంట ల్లోపు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు 7032046995 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

సుజాతనగర్: సుజాతనగర్‌లో జడ్పీ పాఠశాలలో 1996-97లో చది విన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సమ్మేళనంలో నాటి విద్యార్థులు ఉత్సాహంగా చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి తమ పిల్లలతో హాజరై య్యారు. ఒకరి ఒకరు అభినందనలు తెలుపుతూ ఆత్మీయతను పంచుకు న్నారు. ఆట, పాటలతో సందడి చేశారు. పాల్గొన్న స్నేహితులందరికి జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమా న్ని డి. అనిల్‌కుమార్,నాగ మల్లేశ్వరరావు, శ్రీ హరి, ఎల్. గోపి, కొండపల్లి ప్రవీణ్‌కుమార్, లక్ష్మి, ప్రమీల, ముత్తయ్య కృషిచేశా రు. హెచ్ఎం వీరభద్ర రావు, కార్యక్రమానికి గురువులు నాగేశ్వరమ్మ, నాగేశ్వరరావు, కేసీరెడ్డి, నాటి ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

యాదవులు రాజకీయంగా ఎదగాలి

- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా సదస్సులో అధ్యక్షుడు మల్లిబాబు

పాల్వంచ రూరల్: యాదవులు రాజకీయంగా ఎదగాల్సిన అవవసరం ఉందని ఉమ్మడి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు మేకల మల్లిబాబు అన్నారు. ఆదివారం పెద్దమ్మతల్లి ఆలయం సమీపంలో జరిగిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. బీసీ కులాల కుల వృత్తులు కనుమరుగవుతున్న కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి నూతన టెక్నాలజీ సామగ్రిని అందజేస్తున్నారన్నారు. కుల వృత్తులు చేసే వారిని ప్రోత్సహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. గొర్రెల కాపరుల సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అడవుల్లో గొర్రెలను మేపేందుకు అనుమతులు తీసుకున్నా మన్నారు.యాదవులు రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా శ్రీనివాసరావు మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు. రాజకీయ చైతన్యవంతంతో యువత ముందుకు వస్తుందన్నారు. చట్ట సభల్లో యాదవులకు ప్రాదాన్యత కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. ఈసమావేశంలో యాదవ మహాసభ కార్యదర్శి వల్లెపు యాకయ్య, రాజేశ్వరరావు, పరమేష్, లక్ష్మయ్య, సాంబయ్య, గొర్రె వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు మల్లిబాబు

ఎమ్మెల్యే పరామర్శ

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల, గుండెపూడి గ్రామాల్లో ఆదివారం వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాకర్లలో ఇటీవల పిడుగుపాటు గురై మృతి చెందిన పాములరవి, ఇటీవ అకస్మాత్తుగా మృతిచెందిన గుండెపూడి సర్పంచ్ శ్రీనివా సరావు కుటుంబాన్నీ పరామర్శించారు. వారి మృతి పట్ల కుటుంబసభ్యులకు సంతాపాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడు చిట్టిబాబు, పార్టీ మండల అధ్యక్షులు చావా వెంకటరామారావు, దుద్దుకూరి నాగేశ్వరరావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా అశోక్‌నగర్ డ్రెయిన్లు

- పేరుకుపోతున్న పూడికలు
- పొర్లుతున్న కాల్వలు
- పట్టని అధికారులు


పూడికతో నిండిన డ్రెయిన్

లక్ష్మీదేవిపల్లి: లక్ష్మీదేవిపల్లి పంచాయతీ-అశోక్‌నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. వర్షాలతో కాలవలు నిండిపోయి మురుగు నీరు రోడ్లపైకి చేరి దుర్గంధం వస్తోంది. దీంతో వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ప్రగతినగర్‌నుంచి వచ్చే డ్రైనేజీ లక్ష్మీదేవిపల్లి పంచాయతీ డ్రెయిన్‌కు కలిపేశారు. వర్షాలకు నిండిన ఆ డ్రెయినేజీ పొంగి మురుగు రోడ్లపైకి ప్రవహిస్తోంది. నిత్యం రోడ్లపైకి నీరు చేరడంతో రోడ్లు గుంతలమయంగా మారుతున్నాయి. ఇక వర్షం పడితే దోమలు,కీటకాలు పెరిగిపోవడంతో ఆప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారుల సమన్వయంతో వ్యవహరించి డ్రైనేజీ వ్యవస్థను నిర్మించి ముర్రెడువాగులోకి అనుసంధానం చేయాలని కోరుతున్నారు.


వర్షానికి ధ్వంసమైన రహదారి


రోడ్డుపై పారుతున్న మురుగునీరు

మహిళలపై దాడులు అప్రజాస్వామికం: ఐద్వా

ఇల్లెందుటౌన్: మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగి పోతున్నాయని, అప్రజాస్వామికమని ఐద్వా జిల్లా నాయకులు ఎండీ. జైబున్నిసా, ఆలేటి సంధ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఐద్వా పట్టణ సమావేశం ఎం. లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నాయకులు అప్సర, సలీమ, మమత, పద్మ, యాకమ్మ, సోమలక్ష్మీ, కిషన్‌కలి పాల్గొన్నారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- ఆనందో బ్రహ్మ
లలిత్ కళామందిర్	- జయ జానకి నాయక
శ్రీ సీతారామ	- అర్జున్‌రెడ్డి

టీబీజీకేఎస్ విజయానికి కృషి చేయాలి

● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

● ఇల్లెందు ఏరియా నాయకులతో సమీక్ష

ఇల్లెందుటౌన్: సింగరేణి ఎన్నికల్లో ఇల్లెందు ఏరియాలో టీబీజీకేఎస్‌ను గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లో ఇల్లెందు ఏరియా నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారం సింగరేణి ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలన్నారు. ఇల్లెందు ఏరియాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి గెలుపుకోసం అహర్నిశలు శ్రమించాలన్నారు. ప్రచారానికి త్వరలోనే రానున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యేతో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీబీజీకేఎస్ నాయకులు కనగాల పేరయ్య, టీఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, గందెసదానందం, అక్కిరాజుగణేష్ పాల్గొన్నారు.



తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, నాయకులు

ఇదేం రహదారి..!

● అధ్వానంగా ఇల్లెందు - కారేపల్లి రోడ్డు ● పట్టించుకోని అధికారులు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు నుంచి కారేపల్లి వెళ్లే రహదారి ఓసీ సమీపంలో బురద, గుంతలతో అస్తవ్యస్థంగా మారింది. గత నెలలో ఆటో డ్రైవర్లు ఆందోళనలకు పూనుకోగా సింగరేణి యాజమాన్యం తాత్కాలికంగా గుంతల్లో మట్టిపోసినప్పటికీ ఇటీవల కురుస్తున్న వర్షాల మూలంగా గుంతల్లో వున్న మట్టి అంతా కొట్టుకుపోయి బురదగా మారింది. ఆటోలు, వాహనదారులు ఈ రహదారిలో వెళ్ళాలంటేనే అబ్బో... ఇదేం రహదారి, ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనంటూ భయాందోళన చెందుతున్నారు. రహదారిపై బురద ఉండటం మూలంగా వాహనాలు జారీ కింద పడుతున్నాయని, దీంతో గాయాల బారిన పడుతున్నామని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బైపాస్ రహదారిని పూర్తిస్థాయిలో నిర్మించేలా సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకొని శాశ్వత రోడ్డు నిర్మించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న ఇల్లెందు-కారేపల్లి ఓసీ రహదారి

గాంధీజీ కలలను సాకారం చేయాలి

● జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ● సింగరేణి వైద్యశాలలో స్వచ్ఛపక్వాడ్

ఇల్లెందుటౌన్: గాంధీజీ కలలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక సింగరేణి వైద్యశాలలో స్వచ్ఛపక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ కలలగన్న భారతదేశం కోసం ప్రతిపౌరుడు కృషి చేయాలన్నారు. పరిశుభ్రమైన, అభివృద్ధి చెందే దేశం కోసం పనిచేయాలన్నారు. స్వచ్ఛ తెలంగాణ సాధించి తద్వారా స్వచ్ఛ భారత్ సాధించే లక్ష్యంతో కృషి చేసేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు. పరిశుభ్రతతో ఆరోగ్యం ఆనందకరంగా ఉంటుందని, వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం మల్లేల సుబ్బారావు, డీజీఎం రామకృష్ణ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ నేరళ్ళ, పూర్ణచందర్‌రావు, సేవా కో ఆర్డినేటర్ సత్యనారాయణపాసి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న సింగరేణి అధికారులు

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

● ఆవాజ్ నాయకులు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆవాజ్ ఇల్లెందు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఖాదర్, నబీ డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన పౌష్టిక ఆహారం అందించడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు.

గణనాథుడికి ఘనంగా పూజలు

టేకులపల్లి: మండలంలో కొలువు దీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా బొమ్మనపల్లి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. టేకులపల్లిలోని బోడురోడ్డు సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయ మండపం వద్ద సరస్వతి పూజలు నిర్వహించారు. టేకులపల్లి సీఐ దోమల రమేష్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం టేకులపల్లి లక్ష్మీ ఫ్యాన్సీ స్టోర్స్ వారు అందచేసిన నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను సీఐ రమేష్ విద్యార్థులకు పంపిణీ చేశారు. మండపాల వద్ద టేకులపల్లి సీఐ రమేష్ ఆధ్వర్యంలో టేకులపల్లి, బోడు ఎస్‌ఐలు మురళి, అనిల్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



పూజలో పాల్గొన్న సీఐ రమేష్ దంపతులు

స్వర్ణకారులకు ఇళ్లు కేటాయించాలి

● జిల్లా అధ్యక్షుడు రామాచారి

ఇల్లెందుటౌన్: కుల వృత్తుల్లో కూరుకుపోయి ఎలాంటి ఆర్థికాభివృద్ధి లేని స్వర్ణకారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడియం రామాచారి డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లెందులో సంఘం పట్టణస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల కులవృత్తులు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెడిమేట్ వస్తువులు మార్కెట్‌లో ముంచెత్తడంతో స్వర్ణకారుల వృత్తి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి జొన్నబత్తుల వెంకటేశ్వర్లు, ఇల్లెందు నాయకులు తేలుకుంట్ల శ్రీనివాస్, బొజ్జకృష్ణ, తేలుకుంట్ల భాస్కర్, సీహెచ్ చక్రపాణి, కాళ్ళూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న రామాచారి

కాలుష్య కాసారాలపై చర్యలు తప్పవు

● పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రేణుకాచౌదరి హెచ్చరిక ● పలువురు వినతి పత్రాలు అందజేత

కేటీపీఎస్(పాల్వంచ): పవిత్రమయిన గోదావరి జలాలను కలుషితం చేసే సంస్థలపై చర్యలు తప్పవని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ గారపాటి రేణుకాచౌదరి హెచ్చరించారు. ఆదివారం రాత్రి పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ఆరోదశ ఎంసీఆర్ (మెయిన్‌కంట్రోల్‌రూం)లో విద్యుత్ ఉత్పత్తి, కాలుష్యనివారణకు వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. దేశానికే గర్వకారణంగా నిలుస్తున్న అశ్వాపురంలోని హెవీ వాటర్ ప్లాంట్ వన్నెకు మరకతెచ్చేలా కొన్ని సంస్థలు ఉద్గారాలను గోదావరిలోకి వదులుతూ ప్రజలు జీవితాలతో ఆడుకుంటున్నాయన్నారు. తమ పర్యటన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. కేటీపీఎస్ కాలుష్యంపైనా నివేదిక కోరుతామన్నారు. ఈసందర్భంగా చైర్మెన్ రేణుకాచౌదరి, కమిటీ సభ్యులు అధికార బీజేపీ మహారాష్ట్ర మంత్రి పటేల్‌ను జెన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్ రాధాకృష్ణ, జెన్‌కో ఈడీ అజయ్ శాలువాలుతో సత్కరించారు. ఈపర్యటనలో 15మంది ఎంపీలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కేటీపీఎస్ ఓఅండ్ఎం, 5,6దశలు, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్లు సమ్మయ్య, మూర్తి, బిచ్చన్న, బాలరాజులు, పలువురు ఎస్ఈలు పాల్గొన్నారు.



కేటీపీఎస్‌లో స్టాండింగ్ కమిటీ పర్యటన దృశ్యం

కమిటీని అడ్డగించిన భూ నిర్వాసితులు, కార్మికులు

కేటీపీఎస్‌లో భూములు కోల్పోయిన తమకు ఉద్యోగాలు ఇవ్వాలని, కేటీపీఎస్ ఆరోదశలో పనిచేసినవారికి, విలీన ప్రక్రియలో తమకు అవకాశం కల్పించాలని కోరుతూ కమిటీని కార్మికులు అడ్డుకున్నారు. కేటీపీఎస్ ఆరోదశ ప్రధాన ద్వారంవద్దకు చేరుకున్న కార్మికులు, భూనిర్వాసితులు రేణుకా చౌదరికి వినతిపత్రాలు సమర్పించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ రైతులు, కార్మికుల చేత వినపతిపత్రాలు ఇప్పించారు. దీందో వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



రేణుకకు వినతిపత్రాలు ఇస్తున్న భూనిర్వాసితులు, కార్మికులు